జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా
పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 83 | హైదరాబాద్, జనవరి 17 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నభూతో నభవిష్యత్ అన్నట్లుగా ఖమ్మం సభ: హరీశ్‌రావు



హైదరాబాద్: ఈ నెల 18న ఖమ్మం సభను నభూతో భవిష్యత్ అన్నట్లుగా నిర్వహించనున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమం తొలినాళ్లలో కేసీఆర్ కరీంనగర్‌లో సింహగర్జన నిర్వహించారని, బీఆర్‌ఎస్ తొలిసభ ఖమ్మంలో నిర్వహించడం సంతోషకరమన్నారు. ఖమ్మం సభ దేశ రాజకీయాలను మలుపుతిప్పే సభగా నిలిచిపోతుందన్నారు. ఖమ్మం సభలో పలు జాతీయ పార్టీల నాయకులు పాల్గొంటారన్నారు. మలి దశ ఉద్యమంలో ఖమ్మం ప్రజల పోరాటం, వారి భాగస్వామ్యం మరువలేనిదన్నారు. వంద ఎకరాల్లో సభా ప్రాంగణాన్ని తయారు చేశామని పేర్కొన్నారు. పార్కింగ్‌ను 448 ఎకరాల్లో ఏర్పాటు చేశామని, 20 పార్కింగ్ స్థలాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. సభలో వేయి మంది వలంటీర్లు పాల్గొంటారని, ఎమ్మెల్యేల నేతృత్వంలో నియోజకవర్గాల వారీగా జనసమీ కరణ జరుగుతుందన్నారు. ఎక్కువగా 13 నియోజకవర్గాల నుంచి జనసమీకరణ చేపట్టనున్నట్లు తెలిపిపారు. మహబూబాబాద్, సూర్యాపేట నుంచి కూడా అత్యధికంగా జనం వస్తున్నారన్నారు. ఖమ్మం చరిత్రలోనే పెద్ద ఎత్తున జనసమీకరణ జరుగుతోందని, కేసీఆర్‌ను దీవించేందుకు సభకు తరలిరావాలని జనం ఉబలాటపడుతున్నారన్నారు. అందుబాటులో ఉన్న వాహనాల్లో జనం తరలిస్తున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి ఖమ్మం సభకు బస్సులను సమకూరుస్తున్నామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుందని, డయాస్ ముందు భాగంలో ప్రధాన నాయకులకు ప్రత్యేక సెక్టార్ కేటాయించామని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు మాత్రమే సీఎం కేసీఆర్‌తో సభా వేదికపై ఉంటారన్నారు. మిగతా మంత్రులు, నాయకులు సభావేదికపై ముందు ఆసీనులవుతారన్నారు. మంత్రి తలసానికి అఖిలేశ్ యాదవ్ రిసీవింగ్, సెండాఫ్ బాధ్యతలు అప్పగించామన్నారు. ఢిల్లీ, పంజాబ్ సీఎంల ప్రోటోకాల్‌ను మంత్రి మహమూద్ అలీ చూస్తారని, కేరళ సీఎంను రిసీవ్ చేసుకునే బాధ్యత ప్రశాంత్‌రెడ్డి, డి రాజా బాధ్యతలు పార్టీ నాయకుడు దాసోజు శ్రావణ్ చేస్తారన్నారు. రేపు రాత్రికి నాయకులంతా హైదరాబాద్‌కు చేరుకుంటారని, 18న సీఎంతో బ్రేక్‌ఫాస్ట్ అనంతరం దేశ రాజకీయాలపై చర్చిస్తారన్నారు. సీఎంతో కలిసి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుంటారని, దర్శనం అనంతరం రెండు హెలీకాప్టర్లలో ఖమ్మం సభకు బయలుదేరుతారన్నారు. సభలో పాల్గొనే ముందు సీఎం కేసీఆర్ కలెక్టరేట్‌లో రెండు విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు.

# 9 రాష్ట్రాలు లక్ష్యంగా బీజేపీ వ్యూహాలు

## మోడీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి



2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు 2023లో జరగబోయే 9 రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు బీజేపీకి చాలా కీలకమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా అన్నారు. 9 రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో ఏ ఒక్క చోట కూడా బీజేపీ ఓటమి చెందకుండా వ్యూహరచన చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందిందని చెప్పారు. మోడీ హయాంలో భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. మొబైల్?ఫోన్ల తయారీలో భారత్ రెండో స్థానంలో, ఆటోమొబైల్‌రంగంలో మూడో అతి పెద్ద తయారీదారుగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. పేదలకు సాధికారత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని జేపీ నడ్డా అన్నారు. గుజరాత్?అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రక విజయాన్ని సాధించిందని చెప్పారు. 182 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీలో 150కి పైగా సీట్లు గెలవడం అసాధారణమైన విజయమని కొనియాడారు. హిమాచల్? ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమిపాలైనా.. కాంగ్రెస్, బీజేపీ మధ్య ఓట్ల తేడా కేవలం ఒక శాతం కంటే తక్కువే అని జేపీ నడ్డా చెప్పారు.

# మిస్ యూనివర్స్ 2022గా బొన్ని గాబ్రియేల్



మిస్ యూనివర్స్ 2022 కిరీటాన్ని ఈ సారి అమెరికా దక్కించుకుంది. 80 దేశాల అందగత్తెలు పాల్గొన్న ఈ పోటీలో యూఎస్ కు చెందిన బొన్ని గాబ్రియేల్ విజేతగా నిలిచింది. అమెరికా లూసియానాలోని న్యూ ఓర్లీన్స్ లో జరిగిన మిస్ యూనియవర్స్ పోటీల్లో 2021 మిస్ యూనివర్స్ భారత్ కు చెందిన హర్నాజ్ సంధు, బొన్ని గాబ్రియేల్ కు విశ్వ సుందరి కిరీటాన్ని తొడిగింది. గ్రాండ్ ఫినాలేలో విజయం సాధించిన బొన్ని.. డైమండ్స్, క్రిస్టల్స్ పొదిగిన గౌన్ లో జిగేల్ మంది. మిస్ యూనివర్స్ 2022లో వెనుజులా సుందరి అమండా దుడామెల్ మొదటి రన్నరప్ గా నిలవగా.. డొమినికల్ రిపబ్లిక్ భామ అండ్రీనా మార్టినెజ్ సెకండ్ రన్నరప్ గా నిలిచింది. ఇండియా నుంచి కర్నాటకు చెందిన దివితా రాయ్ ఈసారి విశ్వసుందరి పోటీల్లో పాల్గొనగా.. 80 మంది అందగత్తెల్లో ఆమె 16వ స్థానంలో నిలిచింది. కాగా భారత్ ఇప్పటి వరకు మూడుసార్లు మిస్ యూనివర్స్ కిరీటం దక్కించుకుంది. 1994లో సుస్మితా సేన్, 2000లో లారా దత్తా, 2021లో హర్నాజ్ సంధు విశ్వసుందరిగా నిలిచారు.

# ఈ నెల 24న కొండగట్టు, ధర్మపురికి పవన్ కల్యాణ్



కరీంనగర్ :జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఈ నెల 24న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన కొండగట్టు, ధర్మపురిలను దర్శించుకోనున్నారు. అనంతరం ఆలయ సన్నిధిలోనే ఎన్నికల ప్రచార వాహనం వారాహికి సంప్రదాయ పూజలు జరపాలని నిర్ణయించారు. 2009లో ఎన్నికల ప్రచారం కోసం ఆయన ఆ ప్రాంతానికి వెళ్లినపుడు విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురయ్యారు. ఆ సమయంలో కొండగట్టు ఆంజనేయ స్వామి కటాక్షంతోనే ప్రమాదం నుంచి బయటపడ్డానని పవన్ కల్యాణ్ విశ్వసిస్తారని సమాచారం. అందుకే ఆయన తలపెట్టే ప్రతి కార్యక్రమాన్ని కొండగట్టు ఆలయం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక రాజకీయ పర్యటనల కోసం రూపొందించిన వారాహి వాహనానికి కొండగట్టులో ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం తెలంగాణ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నట్టు సమాచారం. రాబోయే రోజుల్లో తెలంగాణ పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, చేపట్టబోయే కార్యక్రమాలపై వారికి దిశా నిర్దేశం చేయనున్నట్టు తెలుస్తోంది. అదే రోజున అనుష్టుప్ నారసింహ యాత్ర ( 32 నారసింహ క్షేత్రాల దర్శనం)ను ప్రారంభించాలని పవన్ కల్యాణ్ సంకల్పించారు. ఈ యాత్రకు ధర్మపురిలోని శ్రీ లక్ష్మి నారసింహ క్షేత్రంలో పూజలు చేసి, మిగిలిన 31 నారసింహ క్షేత్రాలను దర్శించనున్నట్టు సమాచారం.

# మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించిన కేసీఆర్



హైదరాబాద్ : బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర రావు పరామర్శించారు. గంగుల కమలాకర్ తండ్రి మల్లయ్య జనవరి 4వ తేదీన కన్నుమూశారు. ఈరోజు కరీంనగర్‌లోని గంగుల నివాసంల ద్వాదశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. దాంతో, సీఎం కేసీఆర్ హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్లారు. గంగుల ఇంటికి వెళ్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం మంత్రి కమలాకర్, అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ తర్వాత హెలిక్యాప్టర్‌లో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గంగుల మల్లయ్య చనిపోయిన రోజు సీఎం కేసీఆర్, గంగులకు ఫోన్ చేసి మాట్లాడారు. సంతాపం తెలియజేసి, కమలాకర్‌ను ఓదార్చారు. ఈరోజు దశ దిన కర్మ కావడంతో సీఎం స్వయంగా వెళ్లి మంత్రిని పరామర్శించారు. గంగుల కమలాకర్‌ను పరామర్శించిన వాళ్లలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్ రెడ్డి ఉన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావు , జోగినపల్లి సంతోష్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ , ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, వొడితెల సతీష్ బాబు, రసమయి బాలకిషన్, సంజయ్ కుమార్, సుంకే రవి శంకర్ , కోరుకంటి చందర్‌లు గంగుల తండ్రి మల్లయ్యకు నివాళులర్పించారు.

# నేపాల్‌లో కుప్పకూలిన విమానం ..



ఖాట్మండ్ : నేపాల్‌లో కుప్పకూలిన విమానం గతంలో లిక్కర్‌కింగ్ విజయ్ మాల్యాకి చెందిన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌కి చెందినదని నివేదికలో తేలింది. నేపాల్ ప్యాసింజర్ విమానం ఆదివారం పొఖారా విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 72 మంది మరణించగా, వారిలో ఐదుగురు భారతీయులు ఉన్నారు. విమానాలు, పరికరాలు, వాటి ధరలను సిరియమ్ ఫ్లీట్స్ డేటా సవరిస్తూ ఉంటుంది. 9ఎన్-ఎఎన్‌సి ఎయిర్‌క్రాఫ్ట్ 2007లో కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ (ప్రస్తుతం పనిచేయని సంస్థ) వద్ద ఉంది. ఆరేళ్ల అనంతరం ఈ విమానాన్ని 2019లో థాయిలాండ్‌కి చెందిన నోక్ ఎయిర్ కొనుగోలు చేసింది. తర్వాత నేపాల్‌కు చెందిన యతి ఎయిర్‌లైన్స్‌కి విక్రయించింది. ఈ విమానం లీజర్ ఇన్వెస్ట్ బ్యాంక్ నిర్వహిస్తుండగా, కింగ్ ఫిషర్ టర్బో లీజింగ్ యాజమాన్యంలో ఉంది. ఎటిఆర్ -72 అనేది రెండు ఇంజిన్ల టర్బోప్రాప్. ఫ్రాన్స్, మరియు ఇటలీ సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేసింది. ప్రమాద ప్రాంతం నుండి ఈవిమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. విమాన ప్రమాదంలో ఇప్పటివరకు 68 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకోగా, మరో నలుగురి మృతదేహాల కోసం రెస్క్యూ బృందం తీవ్రంగా గాలిస్తోంది. అయితే వాతావరణం మేఘావృతం కావడంతో పాటు విజిబిలిటీ పడిపోవడంతో సహాయక చర్యలకు విఘాతం కలుగుతోందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 68 మంది మృతదేహాలను వెలికి తీశామని, నాలుగు మృతదేహాల కోసం గాలిస్తున్నామని సీనియర్ అధికారి తెలిపారు. వారు ప్రాణాలతో ఉండే పరిస్థితులు లేవని అన్నారు. సుందర ప్రకృతి దృశ్యాలకు నెలవైన నేపాల్‌లో విమాన యానం సవాళ్లతో కూడుకుంది. ఎవరెస్ట్ పర్వతం, సాగర్ మాతతో సహా ప్రపంచంలోనే 14 ఎత్తైన పర్వతాల్లో ఎనిమిది నేపాల్ లోనే ఉన్నాయి. ఆకస్మిక వాతావరణ మార్పులతో పాటు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. 2000 సంవత్సరం నుండి విమానాలు లేదా హెలికాప్టర్ ప్రమాదాల్లో సుమారు 350 మంది మరణించారు. 1992 తర్వాత ఆదివారం నాటి ప్రమాదం నేపాల్‌లో జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదాల్లో ఒకటని అధికారులు తెలిపారు.

## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లిం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది.

## సంక్రాంతి సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





జగ్గయ్యపేట జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో పాతపేట గడ్డ వద్ద సంక్రాంతి పండుగను పు రస్కరించుకొని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వ ర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి జాతీ య కోశాధి కారి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ శ్రీరాం సుబ్బారావ శ్రీ రాం చిన్నబాబు, మహంకాళి ప్రకాష్, తాండవ కృష్ణ, మానేపల్లి రాజేష్, గెల్లా రాము, చల్ల సత్యనారాయణ, తుమ్మేపల్లి చిన్న, స్ట్రాంగ్ మెన్ సాయి మరియు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ స భ్యులు పాల్గొన్నారుఈ సంబరాల్లో భాగంగా సాంప్ర దాయమైన నృత్యాలు భోగి మంటలు తదితర కా ర్యక్రమాలలో ప్రజలు పాల్గొన్నారు.

## మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా దళాయి శివ




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 16 :మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ, కల్లివాని పాలెం కాలనీకి చెందిన దళాయి శివ ప్రసాద్ ఎల్లారావుఎంపికైనారు. దళాయి శివ ఓ ఎస్ జి ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారుతల సేమియా పిల్లలకు, గర్భిణీలకు, ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సమయాలలో రక్తాన్ని అందించేవారు. పలువురు మహానుభావులు పుట్టినరోజులు, వర్ధంతులు సందర్భంగా రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడంకష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆసరాగా నిలవడం తదితర కార్యక్రమాలు విరివిగా చేపట్టి అందరి మన్న నాలు పొందారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల సంక్షేమ సమితి శివ సేవలను గుర్తించి జిల్లా మానవ హక్కుల సహాయ కార్యదర్శిగా నియమకా పత్రం అందజేశారు. ఈ మేరకు శివ మాట్లాడుతూ మానవ హక్కుల సంరక్షణకు పాటుపడతానన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో చేపడతానన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పండగ కానుక



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 16 : మండలంలోని వేములవలస పంచాయతీలో గల పారిశుద్ధ్య కార్మికులు, విద్యుత్ సిబ్బందికి సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. భీమిలి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు సొంత నిధులతో సమకూర్చారు. వీటిని అతని కుమారుడు స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కోరడ నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే వారి విధుల పట్ల కూడా నిబద్ధతగా ఉండాలన్నారు. పంచాయతీ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా వారి పనులను సక్రమంగా నిర్వర్తించి అందరి మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రాజి స్వామి నాయుడు, నడిమింటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో పేకాట బరిలో మాజీ ఎంపిటిసి అభ్యర్థి హత్య



అవనిగడ్డ ప్రజా పాలన ప్రతినిధి: అవనిగడ్డ డిఎస్పీ కార్యాలయంకు ఆరకిలో మీటరు దూరంలో నే యథేచ్ఛగా పందాలు నిర్వహణ . స్థానిక గొట్టాం మిల్లు సమీపంలో కరకట్ట క్రింద నిర్వహిస్తున్న పేకాట బరిలో ఘటన. ఆదివారం అర్ధరాత్రి పేకాట బరిలో సీతాయిలంకకు చెందిన మేడికొండ అనిల్ (వందగాడు)పై కత్తులు, రాడ్లతో దాడి చేసిన నాగరాజు (కత్తిలోడు), మరి కొంతమంది. తీవ్ర గాయాలైన అనిల్ ని విజయవాడ తరలిస్తుండగా మృతి. గుంటూరు జిల్లా గొరికపర్రుకు చెందిన నాగరాజు (కత్తులోడు), అనిల్ కి మధ్య గతంలో గొడవ. ఈ నేపథ్యంలో హత్యచేసి ఉంటారని అనుమానం. ఈ ఉదంతంతో అర్ధాంతరంగా ఎత్తేసిన పేకాట బరిఅవనిగడ్డ పరిధిలో పేకాట బరులను హుటాహుటిన తొలగిస్తున్న పోలీసులు.

# పల్నాడు జిల్లా నరసరావుపేటలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు








పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి,16. ప్రజాపాలన ప్రతినిధి : పల్నాడు జిల్లాలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకే విధంగా జరిగాయి. నరసరావు పేట పట్టణం లోని డి.ఎస్.ఏ స్టేడియం లో ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం వరకు మహిళలకు ఆటలు, పాటలు పోటీలను నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుంచి ఫ్యాషన్ షో (సాంప్రదాయ దుస్తులు పోటీలను కుటుంబ సభ్యులు తో) నిర్వహించారు. పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యం కార్యక్రమాలు ఆసక్తి కరంగా జరిగాయి. యాంకర్ శాంతి తన ప్రసంగాల తో యువతలో యువత లో సంతోషం పంచారు. పలు సంప్రదాయ నృత్యం తో ఆకట్టుకున్నారు. వినుకొండ కు చెందిన ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్టు శంకర్ ప్రదర్శనలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శంకర్ ను అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా సరికొండ రమాదేవి కవితా సమ్మేళనం కార్యక్రమం పెద్దలను ఆకట్టు కున్నాయి. ప్రజలను సంతోష పరిచే విధంగా ఇండియన్ లెజెండరీ సింగర్ మాల్గాడి శుభ పాడిన పాటలు అందరిలో ఉత్సహం నింపాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి కుటుంబ సభ్యులు, నరసరావు నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి లను మేళ తాళాలతో ఊరేగింపు తో కలసి హాజరయ్యారు. ప్రజలు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో భాగంగా క్లాసికల్ నృత్య ప్రదర్శనలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఇండియన్ లెజెండరీ సింగర్ మాల్గాడి శుభ సంగీత విభావరి ఆకట్టుకుంది. ఒడిశా బృందం పైకా యాక్ట్ - ఈజిప్ట తులురా యాక్ట్, సోలో కార్యక్రమాలు సంక్రంతీ సంబరాల్లో సందడి చేశాయి. ఈ కార్య క్రమాలను జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా డి. ఆర్. డి. ఏ పి. డి బాలు నాయక్ పర్యవేక్షణ లో జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కుల-మతాలకు,పార్టీలకు-అతీతంగా జగన్మోహన్ రెడ్డి పాలన

**జలసూత్రం రామకృష్ణ కితాబు**



జి.కొండూరు:జనవరి 16:(ప్రజాపాలన ప్రతినిధి ):ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీతి-నిజాయితీతో కుల-మతాలకు,పార్టీలకు -అతీతంగా పాలన చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రస్టు చైర్మన్ జలసూత్రం రామకృష్ణ సోమవారం ఒక ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత ప్రజాసంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తర్వాత తూచ తప్పకుండా అమలపరుస్తూ మాట తప్పని -మడం తిప్పని నాయుకుడిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ అన్ని వర్గాల ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి గూడు కట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వ తెలుగుదేశం పార్టీ హయంలో పసుపు చొక్కా వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవన్నారు. జన్మభూమి కమిటీలు ప్రజలను పీడించాయన్నారు. గతంలో పెన్షన్లు కేవలం 34 లక్షల మందికి అందితే నేడు జగన్ మోహన్ రెడ్డి హయంలో 64 లక్షల మందికి పెన్షన్లు వస్తున్నాయన్నారు. గతంలో పెన్షన్ల కోసం అవ్వా-తాతలు రోజులు తరబడి కార్యాలయాలు చుట్టూ తిరిగే వారిని,కానీ నేడు ప్రతినెల ఒకటోవ తేదీన అవ్వా-తాతలలకు ఇంటి వద్దకే పెన్షన్ అందుతున్నాయని రామకృష్ణ తెలిపారు. నేడు జగన్మోహన్ రెడ్డి హయంలో పాఠశాలలు,ప్రభుత్వ ఆసుపత్రులు,గ్రామపంచాయతీ కార్యాలయాలు,ఇంక అనేక ప్రభుత్వ కార్యాలయాలు నాడు-నేడు క్రింద అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అలాగే మంగళగిరి నియోజక వర్గ శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణ రెడ్డి రైతాంగ ప్రయోజనం కోసం విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో ఎంతమంది కలిసి వచ్చిన,ఎన్ని రాజకీయ పార్టీలు కలిసి పోటీ చేసినా,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

## ప్రతి ఒక్కవాహన దారుడు"రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్" వాడాలి: ఆర్. కె. దుర్గ పద్మజ రాష్ట్ర అధ్యక్షులు రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ.



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 16.(ప్రజాపాలన ప్రతినిధి ): ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలకు మోటారు సైకిల్ మీద ప్రయాణిస్తున్న వారు గురిఅవుతున్నరు. వీరిలో ఎక్కువ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు అని ఒక సర్వేలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా అబెజర్వన్స్ ఆఫ్ రోడ్డు సేఫ్టీ వీక్ లో భాగంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ పల్నాడ్ జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని భృగుబండ గ్రామంలో మోటారు సైకిల్ కి ఉచితంగా రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్" ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారికి రోడ్డు భద్రత పై అవగాహన కలిపించారు. యన్. జి. ఓ ప్రతినిధి ఆర్. కె. దుర్గ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు "రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ అవసరం అని, దీనిని యన్. జి. ఓ సంస్థలు ద్వారానే నిర్వహించాలిసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతే కాదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యన్. జి.ఓ సంస్థలకు ప్రోత్సాహం ఇచ్చి వారిద్వారానే విస్తృతంగా ప్రచారం చేయవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు సాంబశివరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మారిన పవన్ కల్యాణ్ టోన్

విజయవాడ,జనవరి 16 : జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన పొలిటికల్ రూట్ మ్యాప్ ను చెప్పకనే చెప్పారు. తనను సీఎంగా చేయాలని ఎప్పుడూ కోరే పవన్ ఆ ఊసే ఎత్తలేదు. తనకు ఒక అవకాశమివ్వాలని హాజరయిన వారిని కోరలేదు. జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టంగా చెప్పలేదు. ఇటీవల చంద్రబాబును కలిసిన తర్వాత పవన్ కల్యాణ్ టోన్ మారినట్లుంది. క్లారిటీ ఇచ్చినట్లే కనిపిస్తున్నా ఇంకా కన్ఫ్యూజన్ లో ఆయన అభిమానులను, పార్టీ క్యాడర్ కు నెట్టేసే ప్రయత్నం చేశారు. ఆయన మూడు గంటల ప్రసంగంలో ఎక్కడా తన ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్న ధీమాను వ్యక్తం చేయలేదు. తేడా కొట్టినట్లు... వ్యూహం ఉందంటాడు. పొత్తులు తప్పవంటాడు. ఒంటరిగా పోటీ చేస్తే గెలవలేమని అంటాడు. ఓట్లు చీలవని అంటాడు. వైసీపీతో తాను జీవితంలో కలవనని అంటాడు. అదే సమయంలో ఒకప్పుడు టీడీపీని తిడితే ఇప్పుడు కలవకూడదా? అని ప్రశ్నిస్తాడు. రాజకీయాల్లో పొత్తులు ఎవరితో ఎవరైనా పెట్టుకోవచ్చు. తెలంగాణలోనూ పోటీ చేస్తానంటాడు. కానీ రాష్ట్ర విభజన చేసిన వాళ్లను వదిలేది లేదంటాడు. అసలు ఆయనకు ఆయనే క్లారిటీ లేనట్లుంది. డైలాగ్ కు డైలాగ్ కు మధ్య కొంత గ్యాప్ లేకున్నా ఎక్కడో తేడా కొట్టినట్లే అనిపించింది. టీడీపీతో ప్రయాణం... నిన్నటి పవన్ కల్యాణ్ ప్రసంగం విన్నవారెవరికైనా చంద్రబాబుతో తన ప్రయాణం తప్పదని చెప్పకనే చెప్పారు. అధికార వైసీపీని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. తప్పులేదు. అధికారంలో ఉన్న పార్టీని ఎవరైనా తిట్టి తాము అధికారంలోకి రావాలనుకుంటారు. అదే సమయంలో పొత్తులు కుదిరితే మీ గౌరవం తగ్గదని చెబుతాడు. తాను ఎలాంటి వాటికి లొంగనని చెబుతాడు. గౌరవం తగ్గకుండా తాను టీడీపీని సీట్లను కోరుతానని ఆయన పరోక్షంగా చెప్పినట్లే. అదే సమయంలో తనను అభిమానించే వాళ్లు, కాపు సామాజికవర్గం కోరుకున్నట్లుగా సీఎం అనే కామెంట్ కు దూరంగా ఉండటం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. డిప్యూటీ సీఎం అయితే... అయితే..గియితే డిప్యూటీ సీఎం కోరే అవకాశాలున్నాయని రాజకీయాలు కొద్దిగా తెలిసిన వారికి ఇట్టే అర్థమవుతుంది. డిప్యూటీ సీఎంలు చంద్రబాబు హయాంలో ఉన్నారు. జగన్ ప్రభుత్వంలో ఐదుగురున్నారు. ఆరోవేలు కింద లెక్క. అలాంటి పదవి తీసుకుంటే ప్రయోజనమేంటని అప్పుడే కొందరు పెదవి విరుస్తున్నారు. కానీ జగన్ ను ఓడించేందుకు తాను టీడీపీతో పొత్తుతో వెళ్లక తప్పదని ఆయన రణస్థలంలో చెప్పినట్లయింది. అదే సమయంలో తన వెంట బీజేపీ వచ్చినా, రాకున్నా తనకు పెద్దగా ఫరక్ పడదని కూడా తేల్చి చెప్పారు. గెలిచిన తర్వాత కేంద్రంలో పెద్దలను మంచి చేసుకోవచ్చన్న ధోరణి ఆయనలో కన్పించిందంటున్నారు. మొత్తం మీద రణస్థలంలో పవన్ పూనకాలు పొలిటికల్ రూట్ మ్యాప్ ను చక్కగా చూపించాయి.

# మచిలీపట్నంలో దారుణం

**జూదాలలో సైతం తార స్థాయికి చేరిన కులపిచ్చి...?**






మచిలీపట్నం జనవరి 16 ప్రజాపాలన: మచిలీపట్నం లో చిలకలపూడి నుండి ఒకే సామాజికవర్గానికి చెందిన 3 గురు 3 పార్టీలకు చెందిన నాయకులు బరితెగించి...బరులు తెరిచి పోలీసుల ఆదేశాలు భేఖాతారు చేస్తూ సాగిన కోడి పందేలు.. అగ్రకులాల కు చెందిన వారు పందేనికి వచ్చినా వసూళ్లకు వచ్చినా వారికి మాత్రమే. ప్రాధాన్యత ఇస్తూ సాగిన కోడిపందేలు ఆశ్చర్యానికి గురిచేసింది...ఏ ప్రభుత్వం వున్నా ఈ ముగ్గురు ఆధ్వర్యంలో సాగే ముడుముక్కల ఆటలకు హద్దేలేకుండా పట్టపగ్గాలు లేకుండా పోయిందని వాపోతున్నారు ప్రజలు...చోద్యం చేసినట్లు ఈ 3 రోజుల నుండి పోలీసులు ఎందుకు చూసారా అని అనుకుంటే అసలు విషయం ఏమిటి అంటే? ఒక్కో స్టేషన్ కి మేము 1 లక్ష రూపాయలు ఇస్తున్నామని ఈ ముడుముక్కల నాయకులు చెబుతుంటే అవక్కవడం సదరు వ్యక్తుల వంతు అవుతుంది. డబ్బులు వసూళ్ళు చేసి మముల్ని టచ్ చేస్తే ఏమవుతుందో చూస్తారుపోలీసులు లు అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు ఈ ఉత్తర పుత్రులు...ఒకవైపు అధికారం మత్తులో ఒళ్ళ పొగరుతో నిండిపోయి ఒకరు... ప్రతిపక్షమైన పాలక పక్షమైన పెత్తనం నాదే అంటూ ఒకరు... మమ్మల్ని ఎవడురా ఆపేది అంటూ మరొకరు...విచ్చలవిడిగా సాగిన ఈ జూదంలో మైనర్లు సైతం మేము సైతం అన్నారు అంటే ఈ పాపం ఎవ్వరిది.. ఎవరిని అనాలి? ఏమని అనాలి?పోలీసుల వైఫల్యం అని అనలేము ఎందుకంటే అధికారం లో వళ్ళు ఏదో అయ్యి నాయకులు వ్యవహరించడం ప్రశ్నర్ధకంగా మారింది.

## వరల్డ్ రికార్డ్స్ కు నామినేట్ అయిన కార్తీక్ సింగంపల్లి



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి : ప్రతీ ఏటా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి రికార్డు నెలకొల్పిన కొత్త తరం వారిని ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంగా పనిచేసే ఒయాసిస్ వరల్డ్ రికార్డ్స్ ఈ ఏడాది డా. ఏ.పి.జె అబ్దుల్ కలామ్ అవార్డుకు రాజమహేంద్రవరం నగరానికి చెందిన ప్రముఖ విద్యార్థి ఉద్యమ నాయకులు డా. కార్తీక్ సింగంపల్లి ని నామినేట్ చేశారు. ఫైనల్ విజేతలకు జనవరి 22 తేదీన దేశ రాజధాని ఢిల్లీలో 7 ప్రపంచ దేశాల ప్రతినిధుల సమక్షంలో ఈ అవార్డు అందచేస్తారు. అత్యంత ప్రభావితమైన సామాజిక ఉద్యమ నాయకుడిగా ఒయాసిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు పొంది డా. ఏ.పి.జె అబ్దుల్ కలామ్ అవార్డుకు కార్తీక్ సింగంపల్లి నామినేట్ అవ్వడం పట్ల పలువురు నగర ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఇటివలే మలేసియా ఇంటర్నేషనల్ వారు అంతర్జాతీయ స్థాయిలో ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ ను అత్యంత చిన్న వయసులో సి.టి.జి యూనివర్సల్ నుండి పొంది రికార్డు నెలకొల్పారు. అంతేకాకుండా తన పుట్టినరోజు సందర్భంగా భారత దేశంలోనే అత్యంత ఎత్తైన హిమాలయా పర్వత శిఖరం రియా పర్కిల్ పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి సాహస యాత్రికుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖుల ప్రశంసలు పొందిన విషయం తెలిసిందే.

## మున్నూరు కాపు లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలే : తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):ఎన్నో ఏళ్లుగా అనేక రంగాలలో వెనుక బడిన మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య డిమాండ్ చేశారు. సోమవారం నారాయణ గూడా లోని మున్నూరు కాపు రాష్ట్ర కార్యాలయంలో మున్నూరు కాపు మహిళా విభాగం నగర అధ్యక్షురాలు బండారు లత అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో మున్నూరు కాపులు కీలక పాత్ర పోషించారని, కానీ నేడు వారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. నేటికీ చాలా మంది మున్నూరు కాపులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారిని ఆదుకోవడానికి ప్రత్యేక కార్పొరేషన్ అవసరం ఉందన్నారు. 500 కోట్ల తో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం మున్నురు కాపు మహిళ విభాగం నూతన సంవత్సర క్యాలెండర్ ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహిళా విభాగం నేతలు సంగీత, పద్మ, కృష్ణా వేణి, సుధా తదితరులు పాల్గొన్నారు.

## కన్నాపూర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



శంకరపట్నం జనవరి 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో సర్పంచ్ కాటం వెంకట్ రమణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు యువతులు చురుకుగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో ఆహ్లాద పరిచారు. అనంతరం గ్రామ సర్పంచ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా 10 గ్రాముల వెండి, రెండో బహుమతిగా ఐదు గ్రాముల వెండి, మూడో బహుమతిగా రెండు గ్రాముల వెండిని విజేతలకు అందజేశారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన శంకరపట్నం మండల కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల నాయకులు



శంకరపట్నం జనవరి 16 ప్రజాపాలన రిపోర్టర్ శంకరపట్నం మండలానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు, మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ సమక్షంలో సోమవారము క్యాంపు కార్యాలయంలో రసమయి కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట సాగర్, బీఎస్పీ కాచాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు కనుకుంట అరవింద్, నాయకులు గాజుల సంపత్, నెలవేని శంకర్ తోపాటు 20 మంది బీఆర్ఎస్ గూటికి చేరగా, రసమయి గారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి పాలనతో పాటు మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారు చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని, రానున్న ఎన్నికల్లో రసమయి బాలకిషన్ గారి గెలుపు కోసం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో %గజ్ఞ% లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంకరపట్నం బి అర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వీరాస్వామి,వైస్ ఎంపీపీ పులికోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎల్ఓ



శంకరపట్నం జనవరి 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిఎల్ఓ సుజాత సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఈనెల 18న మండల కేంద్రంలోని కేశవపట్నం, కొత్తగట్టు గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు, ఇందులో భాగంగానే కేశపట్నం గ్రామపంచాయతీ సందర్శించి సర్పంచ్, అధికారులతో ఏర్పాటు కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యుటి డిఎంహెచ్వో డాక్టర్ చందు, సిహెచ్ఓ ఎండి సాజిద్, హెచ్ ఈ పి ప్రతాప్, స్థానిక మండల కేంద్రం వైద్యుడు డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొలీజియమ్‌లో ప్రభుత్వ ప్రతినిధులను చేర్చాలంటూ కేంద్రం లేఖ



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు కొలీజియమ్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను చేర్చాలని న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈమేరకు సోమవారం కిరణ్ రిజిజు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు సమాచారం. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ప్యానెల్‌లో పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం ప్రభుత్వ ప్రతినిధులను కలిగి ఉండాలని భావిస్తున్నట్లు న్యాయశాఖ మంత్రి ఆ లేఖలో పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలో కూడా రాష్ట్ర ప్రతినిధులు భాగం కావాలని కోరుకుంటున్నట్లు రిజిజు తెలిపారు. న్యాయమూర్తుల నియామకంపై ప్రభుత్వానికి, సుప్రీంకోర్టు కొలీజియానికి మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. న్యాయవ్యవస్థలో అపారదర్శకత నెలకొందంటూ ఇప్పటికే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సహా పలువురు మంత్రులు వ్యాఖ్యానిస్తున్నారు.

# మరో గచ్చిబౌలి' పేరిట అమాయకులకు వల

హైదరాబాద్ ,జనవరి 16 :ఆకాశంలో అద్భుతమంటూ ప్రచారం చేస్తున్నారు. 'మరో గచ్చిబౌలి' పేరిట అమాయకులకు వల వేస్తున్నారు. మోసపూరిత మాటలతో వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. అధిక ధరలకు ప్లాట్లను అంటగడుతున్నారు. విజయవాడ రహదారిలో చెన్నయ్ కి చెందిన జీ స్క్వేర్ సంస్థ 'ఎపిటోమ్' పేరిట చేస్తున్న నిర్వాహకమిది. ఈ ప్రచారాన్ని హెచ్ఎండీఏ, రెరా, పురపాలక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి రోజూ చూస్తున్నారు. కానీ చర్యలకు వెనకాడుతున్నారు. ఫిర్యాదులు వచ్చినా పట్టించుకునే వారు కరువయ్యారు.విజయవాడ హైవే మరో గచ్చిబౌలి ఎలా అవుతుందో యాజమాన్యానికే తెలియాలి. సిటీకి ఎంత దూరం? ఏమైనా ఐటీ కంపెనీలు అటు వైపు వస్తున్నాయా? మంత్రులెవరైనా అలాంటి ప్రకటనలు చేశారా? చౌటుప్పల్ వరకు హైదరాబాద్ విస్తరించడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుంది? వంటి ప్రశ్నలకు మేనేజ్ మెంట్ దగ్గరే ఆన్సర్స్ లేవు. చౌటుప్పల్ మండలం తంగడిపల్లి, దేవులమ్మ నాగారం గ్రామాల పరిధిలోని 367 ఎకరాలకు ఎపిటోమ్ ప్రాజెక్ట్స్ ఎల్ఎల్పీ అనే సంస్థ లే అవుట్ కి హెచ్ఎండీఏ అనుమతులు జారీ చేసింది. 21 నెలల క్రితం పర్మిషన్ ఇచ్చారు. అదే లే అవుట్ ని జీ స్క్వేర్ అనే సంస్థ 1247 ఎకరాల్లో భారీ లే అవుట్ అంటూ ప్రచారం చేస్తున్నది. 'జీ స్క్వేర్ ఎపిటోమ్ ఇంటిగ్రేటెడ్ సిటీ' అంటూ నగరమంతా భారీ హోర్డింగులు పెట్టింది. 'ఇన్వెస్ట్ ఇన్ విజయవాడ హైవే, ది నెక్స్ట్ గచ్చిబౌలి' అంటున్నది. 267 గజాల ప్లాట్ కేవలం రూ. 48 లక్షలే అంటూ మెట్రో రైలు పిల్లర్లన్నింటినీ నింపేసింది. నిజానికి సంస్థ ఆ స్థాయిలో స్థలమే కొనుగోలు చేయలేదు. దీన్ని బట్టి భవిష్యత్తులో పక్కనున్న రైతుల పొలాలను లాక్కుంటుందేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవులమ్మ నాగారం, తంగడపల్లి గ్రామాల్లో జీ స్క్వేర్ ఎపిటోమ్ ఇంటిగ్రేటెడ్ సిటీ పేరిట సాగుతున్న దందా. తంగడపల్లి సర్వే నం.646, 647, 648, 667/పి, 683/పి, 684/పి, 685/పి, 686/పి, 687/పి, 688, 689, 690, 691, 694, 695, 697, 702/పి, 703, 704 దేవులమ్మ నాగారం సర్వే నం.61, 62, 63/పి, 65, 66, 67/పి, 68, 69, 70, 71, 72/పి, 97/పి, 98/పి, 99/పి, 100/పి లలో సుమారు 367 ఎకరాల్లో ఎపిటోమ్ ఇంటిగ్రేటెడ్, సిటీ పేరిట భారీ వెంచర్ వేస్తున్నారు. 2021 జూన్‌లో మొదలు పెట్టిన ప్రాజెక్టు 2024 ఏప్రిల్ కల్లా పూర్తి చేస్తామని ఈ కంపెనీ రెరా నుంచి అప్రూవల్ పొందింది. ఎపిటోమ్ రియల్ ఎస్టేట్ సంస్థ నక్ష బాట ఆక్రమించిందని గ్రామస్థులు హెచ్ఎండీఏ కమిషనర్‌కు గతేడాది జూన్ లోనూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తంగడపల్లి నుంచి కొయ్యలగూడెం, నాగారం, చౌటుప్పల్ హైవే వరకు ప్రభుత్వ నక్ష బాటలు ఉన్నాయి. ఐతే ఆ బాటలను సంస్థ ఆక్రమించిందని ఆరోపించారు. నక్ష బాట గురించి హెచ్?ఎండీఏ మాస్టర్ ప్లాన్ అప్రూవ్డ్ మ్యాప్ లోనూ కనిపిస్తాయని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే హెచ్?ఎండీఏ లే అవుట్‌ను అప్రూవ్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంస్థ చుట్టు పక్కల భూములన్నింటినీ కొనుగోలు చేసిందన్నారు. గతంలోనూ లింక్ రోడ్లను పూర్తిగా ధ్వంసం చేసి చుట్టుపక్కల రైతుల రాకపోకలు సాగకుండా గాతులు, గుంతలు తవ్వి సెక్యూరిటీ గార్డులను పెట్టారని, తుపాకులతో బెదిరించారని పేర్కొన్నారు. గ్రామస్థుల రాకపోకలను అడ్డుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఎపిటోమ్ సంస్థ కొనుగోలు చేసిన భూములతో పాటు పక్కనే ఉన్న రైతుల భూములను కూడా తామే చేస్తున్న లే అవుట్లలో ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సంస్థ రిలీజ్ చేసిన లేఅవుట్ మ్యాప్ లో కొనుగోలు చేయని రైతుల భూములు ఎక్కడా చూపించడం లేదన్నారు. గ్రామానికి పూర్వం ఉన్న నక్ష బాటను కూడా చూపించడం లేదన్నారు. ఇప్పటికే ఈ విషయంపై తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఇప్పటికైనా ఎపిటోమ్ సంస్థకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని నక్ష బాటను పునరుద్దరించాలని కోరారు. అలాగే గ్రామస్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.చౌటుప్పల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో గజం ధర రూ. 6 వేల నుంచి రూ.10 వేలకు మించదు. కొన్ని లే అవుట్లలోనైతే అంతకంటే తక్కువకే లభిస్తున్నాయి. చౌటుప్పల్ లో చదరపు గజానికి రూ. 18 వేలు పెట్టడం నష్టదాయకమని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు సూచిస్తున్నారు. వాస్తవానికి రామోజీ ఫిలిం సిటీ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే ఆ రేటుకు నివాసయోగ్యమైన ఫ్లాట్లు లభిస్తాయి. అందుకే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని చెబుతున్నారు. చౌటుప్పల్ వరకు సిటీ డెవలప్ అయ్యేందుకు మరో పది నుంచి పదిహేనేళ్లు పట్టే అవకాశముందని పేర్కొంటున్నారు.ఎపిటోమ్ పేరుతో వేస్తున్న వెంచర్ లో సంస్థ నక్ష బాటలను ఆక్రమించిందని తంగడిపల్లి, దేవులమ్మ నాగారం గ్రామస్తులు హెచ్ఎండీఏ కమిషనర్ కు గతేడాది జూన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తంగడపల్లి నుంచి కొయ్యలగూడెం, నాగారం, చౌటుప్పల్ హైవే వరకు ప్రభుత్వ నక్ష బాటలను మాయం చేశారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ అప్రూవ్డ్ మ్యాప్ లో ఇది స్పష్టమవుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే హెచ్ఎండీఏ లే అవుట్ ను అప్రూవ్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 17, జనవరి 2023

# మరోసారి మిలిటరీ శక్తిగా జపాన్ !

అనేక దేశాలపై దురాక్రమణ, దాడులకు పాల్పడిన అమెరికాకు తగిలిన ఎదురు దెబ్బలతో తలబొప్పి కట్టింది. దాంతో తన చేతికి మట్టి అంటకుండా ఇతరులను ముందుకు తోసి ఆయుధాలు అమ్ముకొంటూ ఒక వైపు ఆర్థిక లబ్ధి, మరోవైపు ప్రపంచ పెత్తనాన్ని కాపాడుకొనేందుకు చూస్తున్నది. ఐరోపాలో రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్‌ను పావుగా మార్చింది. ఆసియాలో అందుకు విశ్వాసపాత్రురాలిగా జపాన్ కనిపించింది. దాన్ని ముందుకు నెట్టే క్రమంలో ఇప్పుడు అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలు ఉన్నాయి. దీన్ని అవకాశంగా తీసుకొని తన మిలిటరీ సత్తా ఏమిటో చూపేందుకు జపాన్ పూనుకుంది. ఈ నెల తొమ్మిది నుంచి జర్మనీ మినహా జి7 లోని ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, కెనడా, అమెరికాలను చుట్టివచ్చే పనిలో జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా మునిగి తేలుతున్నాడు. మే నెలలో తన స్వస్థలమైన హిరోషిమా పట్టణంలో జి7 శిఖరాగ్ర సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్నాడు. ఆ లోగా కొన్ని ఒప్పందాలను ఖరారు చేసుకొనేందుకు పూనుకున్నాడు. స్థానిక రాజకీయాలలో తన స్థానాన్ని పటిష్ట పరుచుకోవటంతో పాటు సరికొత్త జపాన్ ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపేందుకు తాపత్రయపడుతున్నాడు. ఐరోపా లోని ఉక్రెయిన్‌లో చిచ్చు పెట్టిన అమెరికా, దాని మిత్రదేశాలు దాన్నుంచి బయపడే మార్గం కనిపించక ఆసియాలో మరో వివాదం కోసం ప్రపంచ దృష్టిని మళ్లించేందుకు చూస్తున్నాయి. దానిలో భాగంగానే తైవాన్ విలీనం, దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛగా తిరిగే హక్కు, అవకాశాల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నాయి. అనేక దేశాలపై దురాక్రమణ, దాడులకు పాల్పడిన అమెరికాకు తగిలిన ఎదురు దెబ్బలతో తలబొప్పి కట్టింది. దాంతో తన చేతికి మట్టి అంటకుండా ఇతరులను ముందుకు తోసి ఆయుధాలు అమ్ముకొంటూ ఒక వైపు ఆర్థిక లబ్ధి, మరోవైపు ప్రపంచ పెత్తనాన్ని కాపాడుకొనేందుకు చూస్తున్నది. ఐరోపాలో రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్‌ను పావుగా మార్చింది. ఆసియాలో అందుకు విశ్వాసపాత్రురాలిగా జపాన్ కనిపించింది. దాన్ని ముందుకు నెట్టే క్రమంలో ఇప్పుడు అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలు ఉన్నాయి. దీన్ని అవకాశంగా తీసుకొని తన మిలిటరీ సత్తా ఏమిటో చూపేందుకు జపాన్ పూనుకుంది. ఇంతకాలం మిలిటరీ ఖర్చు లేకుండా పరిశోధన–అభివృద్ధికి తన వనరులను మళ్లించి ఎగుమతులతో మూడు లక్షల కోట్ల డాలర్ల మేరకు విదేశీమారక ద్రవ్య నిల్వలను కూడబెట్టుకుంది. వద్దంటే డబ్బు అన్నట్లుగా బాంకుల్లో సొమ్ము దాచుకోవాలంటే ఖాతాదారులు ఎదురు చెల్లించాల్సి పరిస్థితి అక్కడ ఉంది. అలా జపాన్ ఒక బలమైన దేశంగా ఉన్నా ఆర్థిక వృద్ధిలో ఒక దీర్ఘకాలిక పక్షవాత రోగిలా మారింది. ఆ స్థితి నుంచి బయట పడేందుకు రెండవ ప్రపంచ యుద్ధం నాటి నుంచి ఆత్మరక్షణ విధానానికి పరిమితమై ఇప్పుడు ఎదురు దాడులకు సిద్ధం అవుతోంది. మిగతా దేశాల మద్దతుతో పాటు చైనాను ఎదుర్కొనేందుకు అవసరమైన సత్తా తనకు ఉండాలని చెబుతున్నది. దానిలో భాగంగానే వివిధ దేశాలతో మిలిటరీ ఒప్పందాలు, మిలిటరీ బడ్జెట్‌ను జిడిపిలో రెండు శాతానికి పెంచేందుకు పూనుకుంది.

ఇప్పటికే అమెరికాతో రక్షణ ఒప్పందంలో ఉన్న జపాన్ తాజాగా బుధవారం నాడు బ్రిటన్‌తో కూడా మిలిటరీ ఒప్పందాలు చేసుకుంది. దాని ప్రకారం బ్రిటన్ మిలిటరీ జపాన్ గడ్డ మీద అడుగు పెట్టేందుకు అవకావశం ఇచ్చింది. అదే మాదిరి జపాన్ దళాలు బ్రిటన్‌కు రావచ్చు. 1903 తరువాత రెండు దేశాల మధ్య కుదిరిన ఒక కీలక ఒప్పందమిది. చైనా తమకు ఒక వ్యవస్థాపరమైన సవాలు విసురుతున్నదని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాంటి ఒప్పందాన్నే ఆస్ట్రేలియాతో కూడా జపాన్ కుదుర్చుకుంది. జపాన్, బ్రిటన్, ఇటలీ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం తరువాతి తరం యుద్ధ విమానాలను అభివృద్ధి చేసేందుకు పూనుకుంటారు. ఉత్తర కొరియా అణు, క్షిపణి ముప్పులను ఎదుర్కొనేందుకు సహకరిస్తామని ఫ్రాన్స్ ప్రకటించింది. జపాన్ లక్ష్యం ఒక్క చైనా మాత్రమే కాదు. రష్యాతో సహా ఆసియా పసిఫిక్ దేశాలన్నింటిలో ఒక ప్రాంతీయ శక్తిగా మారటం అన్నది స్పష్టం. జపాన్‌కు చెందిన ఒకినావా దీవులు తైవాన్‌కు కూతవేటు దూరంలో ఉన్నాయి. అక్కడి అమెరికా సైనిక కేంద్రాలలో పాతబడిన వాటిని తొలగించి ఆధునిక అస్త్రాలు, శస్త్రాలను సంధించే శక్తిగల మిలిటరీ పరికరాలను శరవేగంతో ఏర్పాటు చేస్తున్నారు. అదనపు నౌకా దళాలను మోహరిస్తున్నారు. అవసరమైతే వెంటనే దాడులకు తెగబడే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ దీవుల్లో పాతిక వేల మంది అమెరికా సైనికులున్నారు. పాతికకు పైగా మిలిటరీ కేంద్రాలున్నాయి. జపాన్ లోని మొత్తం అమెరికా సైనిక స్థావరాలు, కేంద్రాలలో 70 శాతం ఒకినావా దీవుల్లోనే ఏర్పాటు చేశారు. 1951లో జపాన్‌తో అమెరికా కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం ప్రకారం ఏ దేశమైనా జపాన్ భూ భాగంపై దాడికి దిగితే దానికి రక్షణగా అమెరికా సైనికులు రావచ్చు. ఇప్పుడు మారిన పరిస్థితుల్లో సైబర్ దాడులు జరపవచ్చు. అందువలన నాటి ఒప్పందాన్ని నవీకరించి వాటికి కూడా వర్తింప చేసే విధంగా మార్పులు తలపెట్టారు. అమెరికా కూటమి తలపెట్టిన ముప్పు గురించి చైనా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంది. అంతే కాదు దాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ఎత్తుగడలు, రక్షణ ఏర్పాట్లు చేసుకుంటున్నది. వేలకిలో మీటర్ల దూరం నుంచి అమెరికా సేనలు వచ్చి చైనా మీద దాడికి దిగితే పరాభవం తప్పదు. వియత్నాం, ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణలు దానికి తగిన పాఠాలు నేర్పాయి. అమెరికా అండ చూసుకొని జపాన్ లేదా మరొక దేశమేదైనా దుస్సాహసానికి దిగితే వాటికీ అదే గతి పడుతుంది. అమెరికా–జపాన్ మిలిటరీ సహకారం– ఒప్పందాలు ప్రాంతీయ శాంతి, స్థిరత్వాలకు, మరో దేశానికి హాని కలిగించకూడదని చైనా మృదువుగా హితవు చెప్పింది. ఉక్రెయిన్ సంక్షోభాన్ని, ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలను, తైవాన్‌ను చైనా బలవంతంగా ఆక్రమించుకోనుందంటూ భూతద్దంలో చూపి దుస్సాహసాలకు దిగిన దేశాలకు తగిన పాఠం చెప్పే స్థితిలో చైనా ఉందన్నది మరిచిపోరాదు !

# పారదర్శకత పేరుతో పని హక్కును హరిస్తున్న కేంద్రం



పౌరుల బాధ్యత, పారదర్శకతలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించబడిన యాప్... ఎన్‌ఆర్‌ఇజిఎ కార్మికులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఫీల్డ్ అధికారులతో చర్చించకుండానే అమలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. క్షేత్రస్థాయిలో ఎన్‌ఆర్‌ఇజిఎ వాస్తవ పని తీరు పట్ల ఎన్‌ఎంఎంఎస్ చాలా గుడ్డిగా వ్యవహరిస్తున్నది. భాగస్వాములతో ఎలాంటి చర్చలు చేయకుండా సంస్కరణలను ప్రవేశపెట్టే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అలవాటు... ఎన్‌ఆర్‌ఇజిఎ లో పొందుపరిచిన పారదర్శకత, పౌర భాగస్వామ్య సూత్రాలకు అనుగుణంగా లేదు. ఎన్‌ఎంఎంఎన్ అమలులో ఏర్పడుతున్న అనేక సమస్యల వల్ల ఎన్‌ఆర్‌ఇజిఎ కింద పని చేయడం కార్మికులకు కష్టంగా తయారైంది. ఫలితంగా కార్మికులు పని చేసే హక్కును కోల్పోతున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పని చేస్తున్న కార్మికుల హాజరును ఈ జనవరి 1 నుండి డిజిటల్ పద్ధతిలో నమోదు చేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించింది. పౌర బాధ్యత, పారదర్శకత పేరుతో 2021 మే లోనే ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్టు) నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్‌ఎంఎంఎస్) యాప్ ద్వారా హాజరు నమోదును ప్రారంభించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎన్‌ఆర్‌ఇజిఎ) అమలులో పర్యవేక్షణ బాధ్యతను మెరుగుపరిచే, పారదర్శకతను పెంచే లక్ష్యంతో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఈ యాప్‌ను ప్రారంభించింది. ఉపాధి పని ప్రదేశాలను పర్యవేక్షించడానికి పంచాయతీ స్థాయిలో ఎంపిక చేయబడి, శిక్షణ పొందిన స్థానిక మహిళలతో పాటు ఎన్‌ఆర్‌ఇజిఎ మేట్లు ఈ హాజరు నమోదు ప్రక్రియను అమలు చేయాలి. ప్రతీ కార్మికుడి హాజరుతో పాటు పని చేస్తున్న ఫోటో, పనికి హాజరైన వాస్తవ సమయాన్ని తీసుకోవడం ఈ యాప్ లక్ష్యం. దీనికి సంబంధించి అనేక రాష్ట్రాల ఉపాధి హామీ కార్మికులు, మేట్లు, ఇతర కార్యకర్తలతో మాట్లాడాం. స్థిరమైన పని సమయాలున్న కార్మికుల హాజరును పర్యవేక్షించేందుకు ఈ యాప్ ఉపయోపడుతుంది. అయితే అనేక రాష్ట్రాల్లో ఉపాధి హామీ పనుల వేతనాలను ప్రతి రోజు చేసిన పని ఆధారంగా లెక్క కడతారు. కార్మికులు స్థిరమైన పని గంటలకు కట్టుబడి ఉండనవసరం లేదు. ఈ వెసులుబాటు వల్లే ఉపాధి హామీ పథకం పనికి డిమాండ్ బాగా వుంటోంది. కానీ ఈ యాప్ ద్వారా హాజరు నమోదు చేయడంవల్ల...కార్మికులు రోజంతా పని ప్రదేశంలో అనివార్యంగా ఉండాల్సి వస్తున్నది. ఇది ఉపాధి కూలీల ఇబ్బందులకు కారణమవుతుంది. రాజస్థాన్‌కు చెందిన ప్రియాదేవి తన ఉపాధి హామీ పనిని ఉదయం 9 గంటల కల్లా పూర్తిచేసి, తన తోటలో పండించిన ఉత్పత్తులను స్థానిక మార్కెట్లో అమ్ముతుంది. ఎన్‌ఎంఎంఎస్ యాప్ ప్రవేశపెట్టడం వల్ల ఆమె పని ప్రదేశంలో రోజంతా ఉండాల్సి వస్తుంది. లేదా తన హాజరు నమోదు కోసం పని ప్రదేశాలకు రెండుసార్లు వెళ్ళాల్సి వస్తుంది. ఆ సమయంలో బేరాలను కోల్పోవాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేసింది. తాను చెయ్యాల్సిన ఇంటి పనులన్నీ తన కూతురు మీద పడడంతో ఆమె తరచుగా పాఠశాలకు డుమ్మా కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉపాధి హామీ కూలీ ఒకావె తెలిపింది. ఎన్‌ఆర్‌ఇజిఎ కింద పని చేసే మహిళా కూలీల సంఖ్య చాలా ఎక్కువగా (2021–2022 ఆర్థిక సంవత్సరంలో 54.7 శాతం) ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల పని పరిస్థితులను మార్చడంలో ఈ పథకం చాలా కీలకంగా ఉంటోంది. సాంప్రదాయంగా వస్తున్న కుటుంబ భారాన్ని మహిళలే మోస్తుండడంతో, కొత్తగా పుట్టుకొచ్చిన ఈ యాప్ మహిళా కూలీలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది. ఉపాధి హామీ హాజరు నమోదు ప్రక్రియ ఈ ఎన్‌ఎంఎంఎన్ యాప్ ద్వారా జరుగుతుండడంతో కూలీల పరిస్థితి సందిగ్ధావస్థలో పడి, ఉపాధి హామీ పనిని వదులుకునే పరిస్థితికి చేరుకున్నారు. దేశవ్యాప్తంగా అనేక మంది ఉపాధి హామీ మహిళా కూలీలు తమ మానసిక స్థితిని మా ముందు వ్యక్తం చేశారు. ప్రియాదేవి లాంటి కూలీ, తన పూర్తి రోజును ఉపాధి హామీ పనికి కేటాయించాలి. లేదా పూర్తిగా మార్కెట్లోనైనా ఉండిపోవాలి.

**ఇతర సవాళ్ళు...**

ఈ ఎన్‌ఎంఎంఎస్ యాప్ అమలులో కొన్ని ఇతర సవాళ్ళు కూడా ఉన్నాయి. పని సమయానికి సంబంధించిన పర్యవేక్షణలో ఒక స్థిరమైన నెట్‌వర్క్ అందుబాటులో ఉండాలి. దురదృష్టవశాత్తు అనేక గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్‌లో చాలా హెచ్చుతగ్గులు ఉంటాయి. ఈ కారణంగా కూలీలు తమ హాజరును సరిగా నమోదు చేసుకోలేకపోవడంతో వారు తమ దినసరి వేతనాలను కోల్పోతున్నారు. ఈ నెట్‌వర్క్ అందుబాటులో లేని కారణంగానే కేరళ, జార?ండ్ రాష్ట్రాల కార్మికులు తమ హాజరును నమోదు చేసుకోవడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమిళనాడుకు చెందిన ఉపాధి హామీ కూలీలు ఈ యాప్ ద్వారా తమ హాజరును నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఇటీవల 'న్యూస్ క్లిక్' నివేదిక కూడా బయటపెట్టింది. ఈ యాప్ ఎన్‌ఆర్‌ఇజిఎ మేట్ల మీద కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. చేసిన పనిని కొలిచి, కూలీల హాజరు నమోదు చేసే విధంగా పంచాయతీ స్థాయిలో స్థానిక మహిళలను సంసిద్ధం చేసే బాధ్యత మేట్లకు ఉంటుంది. కానీ ఇప్పుడు మేట్ బాధ్యతలు స్వీకరించాలంటే ఒక స్మార్ట్ ఫోన్ కూడా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కొత్త నిబంధన, వేల మంది మహిళలు మేట్లు కావడానికి ఆటంకంగా తయారైంది. ఈ కారణంగానే తాము మేట్లు కావడానికి అవసరమైన అర్హత పొందలేకపోతున్నామని జార?ండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మహిళలు తెలిపారు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్లు వున్న పురుషులకు మేట్లుగా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ ఎన్‌ఎంఎంఎస్ యాప్‌ను ఉపయోగించడంలో తమకు సరైన శిక్షణ ఇవ్వలేదని ఎంపికైన అనేక మంది మేట్లు చెప్పారు. కార్మికుల హాజరు నమోదులో ఏర్పాడే దోషాల కారణంగా, వారి వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం అవుతుంది.

**అమలులో దోషాలు**

ఈ ఎన్‌ఎంఎంఎస్ యాప్‌ను పైలట్ ప్రాజెక్టుగా గత సంవత్సరం ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ యాప్ అమలులో చాలా దోషాలున్నాయని అధికారులు, కార్యకర్తలు అనుభవపూర్వకంగా ధ్రువీకరించారు. కానీ గుర్తించిన దోషాలకు సంబంధించిన సమాచారం గానీ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలుగానీ అందుబాటులో లేవు. సమాచార హక్కు దరఖాస్తులు కూడా ఎటువంటి సంతృప్తికరమైన పరిష్కారాలను చూపలేదు. ఈ యాప్ అమలులో దోషాలు కొనసాగుతున్నప్పటికీ, 2022 మే 13న ఎన్‌ఆర్‌ఇజిఎ పని ప్రదేశాల్లో (20 మంది కంటే ఎక్కువ కార్మికులు ఉన్నచోట) ఎన్‌ఎంఎంఎస్ యాప్ తప్పనిసరిగా అమలు చేయాలనీ, ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప మాన్యువల్ హాజరుకు ఎలాంటి అవకాశం లేదని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ జారీ అయిన వారం రోజుల లోపు అనేక మంది, పైలట్ ప్రాజెక్టుల్లో ఏర్పడిన దోషాల గురించి ఫిర్యాదులు సమర్పించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఇంతవరకు ఎలాంటి పరిష్కారాల్ని చూపలేదు. ఎలాంటి హామీలు ఇవ్వలేదు.

**భౌతిక రికార్డులేవీ ?**

అమలులో ఉన్న సమస్యలకు మించి...ఈ యాప్ లక్ష్యం, దాని సమర్థత అస్పష్టంగా ఉంది. చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పథకాల పర్యవేక్షణకు హామీ ఇవ్వడం, పారదర్శకతను పెంచడం ద్వారా పౌరుల బాధ్యతను పెంచే లక్ష్యంతో ఈ యాప్ ఏర్పడిందని చెప్తున్నారు. కానీ వాస్తవంలో దానికి పూర్తి విరుద్ధంగా జరుగుతున్నట్లు కనిపిస్తున్నది. కార్మికులు సంతకాలు చేసిన హాజరు రికార్డులు లేకుంటే...వారు చేసిన పనికిగాని, పనికి హాజరైన రుజువులుగాని కార్మికుల దగ్గర ఉండవు. ఎన్‌ఆర్‌ఇజిఎ ప్రాజెక్ట్‌లో పని చేసినవారి హాజరు రికార్డులు ఎన్‌ఆర్‌ఇజిఎ వెబ్‌సైట్ లో కూడా లేవని జార?ండ్‌లోని సింఘ్బ భూమ్ జిల్లాకు చెందిన కార్మికులు చెప్పారు. కార్మికులు పనికి హాజరైనట్టు రుజువుగా ఉపయోగించే భౌతిక రికార్డులు అందుబాటులో లేకపోవడంతో రెండు పూర్తి వారాలు చేసిన పనికి వారు వేతనాలు కోల్పోతారు. ఎన్‌ఆర్‌ఇజిఎ లో పెరిగిపోతున్న అవినీతి ఒక సమస్యగా మారుతున్నది. నకిలీ హాజరు రికార్డుల ద్వారా నిధులు కైంకర్యం అవుతున్నాయి. వాస్తవ సమయం, హాజరుపై దృష్టి పెట్టడం ద్వారా అవినీతిని పరిష్కరించవచ్చు. అయితే ఈ అవినీతి పైన, దాన్ని పరిష్కరించే ఎన్‌ఎంఎంఎస్ విధానం పైన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ స్పష్టత ఇవ్వలేదు. పారదర్శకత లేదా వేగవంతమైన చెల్లింపుల ప్రక్రియల విషయంలో ఎన్‌ఎంఎంఎస్ యాప్ పని తీరును అంచనా వేయడానికి ఎలాంటి కొలమానాలు లేవు.

సామాజిక తనిఖీలు బలోపేతం చెయ్యాలి ఈ యాప్‌పై దృష్టి కేంద్రీకరించడం లేదా ఇతర సంక్లిష్టమైన సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి బదులుగా సామాజిక తనిఖీలు బలోపేతం చెయ్యాలని మేం బలంగా నమ్ముతున్నాం. సామాజిక తనిఖీలు పౌరులు కేంద్రంగా జరుగుతాయి. అక్కడ పౌరులకు ప్రత్యక్ష పాత్ర ఉంటుంది. తమ పంచాయతీ పరిధిలో ఎన్‌ఆర్‌ఇజిఎ ఎలా పనిచేస్తున్నదో వారే చెబుతారు. గతంలో తనిఖీలు బాగా జరిగేవి. అయితే, సామాజిక తనిఖీ యూనిట్లు, గ్రామసభలు లాంటి పౌర కేంద్రీకృత సంస్థలను బలోపేతం చేయడానికి బదులు కార్మికులకు అందుబాటులో లేని, వారికి అర్థంకాని సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ దృష్టి పెడుతున్నట్టు కనపడుతుంది.

పౌరుల బాధ్యత, పారదర్శకతలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించబడిన యాప్...ఎన్‌ఆర్‌ఇజిఎ కార్మికులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఫీల్డ్ అధికారులతో చర్చించకుండానే అమలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. క్షేత్రస్థాయిలో ఎన్‌ఆర్‌ఇజిఎ వాస్తవ పని తీరు పట్ల ఎన్‌ఎంఎంఎస్ చాలా గుడ్డిగా వ్యవహరిస్తున్నది. భాగస్వాములతో ఎలాంటి చర్చలు చేయకుండా సంస్కరణలను ప్రవేశపెట్టే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అలవాటు...ఎన్‌ఆర్‌ఇజిఎ లో పొందుపరిచిన పారదర్శకత, పౌర భాగస్వామ్య సూత్రాలకు అనుగుణంగా లేదు. ఎన్‌ఎంఎంఎన్ అమలులో ఏర్పడుతున్న అనేక సమస్యల వల్ల ఎన్‌ఆర్‌ఇజిఎ కింద పని చేయడం కార్మికులకు కష్టంగా తయారైంది. ఫలితంగా కార్మికులు పని చేసే హక్కును కోల్పోతున్నారు.

## మా పల్లెకు పట్టాభిషేకం

మా పల్లెకు పట్టాభిషేకం... నేనెళ్ళి చూసివస్తాను



ప్రేమపూర్వక పలకరింపులతో పులకించిపోతాను
కొత్త బియ్యపు
పిండివంటలు ఆరగించి
వస్తాను
కోడి పందాలు కోలాటాల్లో
కుర్రాడ్నై కేరింతలు
కొడతాను
అత్తవారింట అల్లుడి
హోదాలో
అలరించి వస్తాను
ప్రభల తీర్థంలో నా తడియారని
జ్ఞాపకాల్ని స్పృశించి వస్తాను
మూడురోజుల ముచ్చట్లు మూటకట్టి మురిసిపోతూ...
నాకు వీడ్కోలు పలకలేక కన్నీరు మున్నీరవుతున్న
పల్లెను ఓదార్చి
మళ్ళీ వచ్చే పండక్కి వస్తానని
ఊరడించి వస్తాను.

యం.యస్. రాజు

## మట్టి పరిమళాలు...



హేమంత ఋతువులో ఈ చలిగాలిలో
ఎడద గాలిపటమై ఎగసెపైకి
పట్టణాలన్నియూ పల్లెను చేరగా
నింగిదిగెను చూడు నేలపైకి
చాన్నాళ్లకు కనిపించావురా మిత్రుడా
పలకరింపుల గుండె పరచుకుంది
సందడే సందడి సంక్రాంతి వేళలో
ఒత్తిడి ఏడకో పారిపోయె
ఫ్లోరు టచ్ డ్రెస్సులు ధరించి మురిసి
నడచు
కన్నె పిల్లలే పల్లెల కాంతినిధులు
నాటు బండెక్కి పచ్చని నారు మడుల
వెంట అందాలు తిలకించె పిల్లగాళ్ళు
పిల్ల కాలువ చేప పిల్లయి ఎగిరింది
నల్లకలువలయి నవ్వె చెరువు
కొంగరెక్కలొంది కొబ్బరాకుల చెట్టు
నింగిని విహరించి పొంగిపోయె
మట్టి పరిమళాలు చుట్టమై అరుదెంచి
కొండగాలి చెవిలో గోస చేసె
కూకురక్కీ యని కూస్తోంది ఓ పక్షి
గువ్వల రివ్వులే సవ్వడించె
ఎవరు వేడ్కొనిరో కదా ఇయ్యవనిని
ఇంత సుందర సుకుమార ఈ ప్రకృతిని
దిక్కులన్నియూ బంధమై యొక్కచోట
వచ్చి కలసిన సమయమే పర్వదినము

పాయల మురళీకృష్ణ

# వామపక్షాలు... షేరింగ్ తప్పదా..?

తెలంగాణతో పాటు ఈ ఏడు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న కర్ణాటక, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ఎన్నికల వాతావరణం వచ్చేసింది. వామపక్ష పార్టీల మీదే ప్రస్తుతం అందరికీ దృష్టి ఉంది. దేశంలో మొత్తంమీద వామపక్షాలకు 3 నుంచి 6 శాతం ఓట్లు ఉన్నాయి. కనీసం వంద పార్లమెంట్ సీట్ల మీద వీరి ప్రభావం ఉంటుంది. కేరళ, త్రిపుర, బెంగాల్‌లలో బీహార్‌లో కొంత ఎక్కువ ప్రభావం ఉంటుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు లోనూ వీరికి ట్రేడ్ యూనియన్లలో బలం ఉంది. ఇదీ ప్రస్తుతం రాజకీయ అస్పష్టమైన చిత్రంగా పేర్కొన వచ్చు. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభావం దేశం పై వీరందరి కన్నా ఎక్కువే కాబట్టి వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలు అన్ని కలిసి పోటీ చేస్తేనే మంచిది! ఎవరికి వారు తావే గొప్ప అనుకుంటూ ఈగోలకు వెళ్లకుండా దేశ సమగ్రత, అభివృద్ధి, సంక్షేమం కోసం కలిసి పని చేస్తే మంచిది! లేని పక్షంలో దేశం అంబానీ, అదాని లాంటి స్వదేశీ కార్పొరేట్‌ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం లేకపోలేదు. ఈ నేపథ్యంలో వామపక్షాలు అప్రమత్తంగా ఉండక తప్పదు!నిజానికి అసెంబ్లీ ఎన్నికల్లో వారి నిర్ణయం ఎలా ఉన్నా, 2024లో పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్షాల వైఖరిని బట్టే దేశ రాజకీయాలు రూపుదిద్దుకునే పరిస్థితి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పర్చి ప్రభుత్వం ఏర్పాటు చేసే ముందు, వామపక్షాల ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట బాగా దెబ్బతిని ఉన్న రోజులవి. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేసిన కొద్ది కాలానికే ఆయన అద్భుతమైన విజయం సాధించడానికి ఇది కూడా ఒక కారణంగా పేర్కొనవచ్చు. వామపక్షాల పోరాటాలు, ఉద్యమాలు ప్రస్తుతం ఆ స్థాయిలో లేకున్నప్పటికీ ఎర్ర జెండా అభిమానులు, ఆ జెండా డై హార్డ్‌లు సజీవంగానే ఉన్నారు కాబట్టి మతతత్వ పార్టీల ప్రభావం దక్షిణ భారతదేశంలో తక్కువే. తెలంగాణలో హడావిడి మొదలు అయిపోయింది. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చేసిన నాటి నుంచి సీఎం కేసీఆర్ బిజీ అయిపోయారు. ఖమ్మం జిల్లాలో సభ ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఏపీలో మహారాష్ట్ర, కర్ణాటకల్లో సభలకు ప్లాన్ చేస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్, బీహార్‌లలోనూ ఇటు చత్తీస్‌గడ్, ఝార్ఖండ్ లోనూ ప్లాన్ చేస్తున్నారు. మరో మూడు నాలుగు నెలల్లో తెలంగాణలో ఎన్నికలకు వెళతారని విపక్షాలు భావిస్తున్నాయి. అటు ఈసారి టీడీపీ, జనసేనలు కలిసి తెలంగాణలో పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీతో వీరు కలిసి పోటీ చేస్తారా, లేక విడిగా చేస్తారా, తేలాల్సి ఉంది. బీఎస్పీ, షర్మిల పార్టీ పోటీలో ఉంటాయి. వీరు విడిగా ఉంటారా లేక ఎవరితోనైనా పొత్తు లో ఉంటారా అనేది ఇంకా తేలలేదు, బీఆర్ఎస్ ఖమ్మం సభకు కేరళ, ఢిల్లీ సీఎంలు పినరయి రవి, కేజ్రీవాల్‌తో పాటు కర్ణాటక, యూపీ మాజీ సీఎంలు అఖిలేష్, కుమారస్వామిలు హాజరు కావడం రాజకీయాల్లో ఒక ప్రత్యేకతను సంతరించుకునే విషయమే అవుతుంది. సీఎం కేసీఆర్ దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ లేని ఫ్రంట్ ఏర్పాటుకు బీజం వేసినట్లు అవుతుందని అనుకుంటున్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రభావాన్ని వీరు అంతా తక్కువ అంచనా వేస్తున్నారని అనుకోడానికి వీలులేదు. తెలంగాణలో ఎన్ని గ్రూపులు కాంగ్రెస్‌లో ఉన్నా నేతలను విస్మరించి ప్రజలు గతం కన్నా మెరుగుగానే కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రభావం తెలంగాణలో లేకపోలేదు. అయితే సీపీఐ, సీపీఎం తెలంగాణలో కాంగ్రెస్ వెంట లేకపోవడమే మైనస్ కాగా మరోవైపున వామపక్షాలు టీఆర్ఎస్‌తో ఉండడం ఆ పార్టీకి బలంగా పేర్కొనవచ్చు. అలాగే అటు హైదరాబాద్‌లో ఎంఐఎం తోడు టీఆర్ఎస్‌కు కల్సి వచ్చే విషయాలుగా పేర్కొనవచ్చు. ప్రొఫెసర్ కోదండరాం ఏర్పర్చిన పార్టీ జనసమితి కూడా ఎవరితోనైనా పొత్తు కుదుర్చుకునే అవకాశం ఉంది. బీజేపీ దూకుడుగా ఉంది. ఇతర రాష్ట్రాల్లో మాదిరి అదిరించి, బెదిరించి, కులమతాలు, మందిర్, మస్జిద్‌ల పేరిట మనుషుల విభజన రాజకీయాలు, విషపూరిత విద్వేష మాటల, ఉపన్యాసాలతో అధికారంలోకి వచ్చే పరిస్థితులు తెలంగాణలో లేవు. పీఎం నరేంద్రమోడీ ఈ నెల 19న వస్తున్నారని ముందే చెప్పినా అది వాయిదా పడినట్లు తాజా సమాచారం. ఖమ్మంలో బిఆర్ఎస్ సభకు పోటీగా చేరికల సభ పెట్టాలని బీజేపీ భావిస్తున్నట్లుంది. మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు బీజేపీలో చేరుతారని అంటున్నారు. అయితే క్షేత్ర పరిస్థితి భిన్నంగా కనిపిస్తున్నది.బీజేపీలో ఎవరూ చేరినా అక్కడ ఆ పార్టీకి పెద్దగా ఒరిగేది ఏమీ లేదు అంటున్నారు. మొత్తంగా బీజేపీ హడావిడి చేస్తున్నట్లు తెలంగాణలో అయినా కర్ణాటకలో అయినా బీజేపీకి అనుకూలంగా పరిస్థితులు లేవు. అక్కడ బీజేపీ ఎంపీ ఒకరు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఇచ్చిన స్టేట్‌మెంట్ సంచలనం అయింది. ఇటీవల తెలంగాణ లోనూ టీఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి పోటీ చేయాలనే చర్చ కూడా జరిగింది. దీన్ని టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారని కూడా ఒక వాదన వచ్చింది. ఆ తర్వాత ఈ అంశం ప్రస్తావన ఆగిపోయింది ఇక తెలంగాణ, కర్ణాటకలలో ఈడీ, ఐటీ, సీబీఐ కేసులు లేదా విచారణల ప్రభావం అంతగా పీపుల్‌లో కనిపించడం లేదు. నేతల మీద కేసులు, విచారణల ఫలితం పెద్దగా ఎన్నికలలో ఉండే పరిస్థితి లేదు. భారత్ జోడో ప్రభావం కర్ణాటక మీద అధికంగా ఉంది. తెలంగాణాలో ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ, సిపిఐ, సిపిఎం, సమాజ్‌వాది, జేడీఎస్ పార్టీలకు పొత్తుల్లో భాగంగా బీఆర్ఎస్ కొన్ని సీట్లు వదిలే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు. ఇదే పద్ధతిలో బీఆర్ఎస్ షేరింగ్ ఇతర రాష్ట్రాల్లోను ఉంటుందంటున్నారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, అటు శివసేన మహారాష్ట్రలో ఇంకా ఏమీ మాట్లాడడం లేదు. బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆర్జేడీ, అటు తమిళనాడులో సీఎం ఎంకే స్టాలిన్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్, శరద్ పవార్ తదితరులు తాము కాంగ్రెస్ వెంటనే ఉంటామని చెప్పేసారుజాతీయ స్థాయిలో సీపీఐ, సీపీఎం కాంగ్రెస్‌లకు సంబంధించి పొత్తుల విషయంలో స్పష్టత వ్యక్తం చేస్తే తప్ప 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉండదని చెప్పాలి. ఇక బిజూ జనతా దళ్ విషయానికొస్తే, అక్కడి ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌కు రాష్ట్ర హితమే ముఖ్యం, అయన పెద్దగా జాతీయ రాజకీయాలను పట్టించుకోవడం లేదు. అయితే కేంద్రంలో ఎవరున్నా ఆయన తమ రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగానే అవసరం ఉంటే మద్దతు ఇస్తారు.

## సంక్రాంతి తర్వాత విస్తరణ

న్యూఢిల్లీ ,జనవరి 16 :కేంద్ర మంత్రి వర్గాన్ని సంక్రాంతి తర్వాత విస్తరించనున్నట్లుగా తెలుస్తోంది. సాధారణంగా బీజేపీ వ్యూహం ప్రకారం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు అత్యధిక ప్రాధాన్యాన్నికేబినెట్‌లో కల్పిస్తారు. ఈ ఏడాది చివరి వరకూ తొమ్మిది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ష, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కొంత మంది కొత్త ఎంపీలకు మంత్రివర్గంలో అవకాశం లభించవచ్చునని బీజేపీలో చర్చ జరుగుతుంది. పనితీరు ఆధారంగా కొందరు మంత్రులను తొలగించి కొత్త వారికి చాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నారు. మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత గతేడాది జూలై 7న మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ సమయంలో 12 మంది మంత్రులను మంత్రివర్గం నుంచి తప్పించారు.పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంది. మరో 15 నెలల సమయం మాత్రమే ఉంది. అయితే, ఒకవైపు బీజేపీలోనూ, మరోవైపు ప్రభుత్వంలోనూ మార్పులు చేర్పులు చేసేందుకు మోదీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా కేంద్ర మంత్రివర్గం విస్తరణ జరిగితే 2023లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పెద్దపీటవేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం జనవరి 20తో ముగుస్తుంది. మరోసారి నడ్డాను అధ్యక్ష పదవిలో కొనసాగించినప్పటికీ, పార్టీ పదవుల్లో కీలక మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. తొలుత, మంత్రి వర్గంలో పునర్వ్యవస్థీకరణ జరగవచ్చని, బడ్జెట్ సెషన్ కంటే ముందే ఈ ప్రక్రియ ఉండే అవకాశాలు ఉన్నట్లు ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఆ తరువాత పార్టీలో కీలక పదవుల్లో మార్పులు చేర్పులు ఉంటాయని, ఈ ప్రక్రియ అంతా మరికొద్ది నెలల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు దృష్టిలో ఉంచుకొనే జరుగుతుందని సమాచారం.తెలంగాణ నుంచి మరొకరికి కేంద్ర మంత్రి చాన్స్ ఇవ్వొచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా వ్యవహరిస్తున్నారు. – తెలంగాణలో బీజేపీకి ప్రస్తుతం నలుగులు ఎంపీల బలం ఉంది. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావులు లోక్‌సభకు, కె. లక్ష్మణ్ రాజ్యసభ ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీరిలో సోయం బాపూరావు మినహా మిగిలిన మగ్గురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. వారిలో బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ వర్గాన్ని ఓటు బ్యాంక్‌గా చేసుకోవడానికి బీజేపీ చాలా కాలంగా ప్రయత్నిస్తోంది. ఈ కోణం నుంచే బండి సంజయ్‌కు కేంద్ర మంత్రిగా చాన్స్ దక్కవచ్చని భావిస్తున్నారు. లక్ష్మణ్ కు ఇటీవల బీజేపీ అత్యున్నత కమిటీల్లో చోటు కల్పించారు. దీంతో కేంద్ర మంత్రి పదవి ఇవ్వకపోవచ్చంటున్నారు.దేశంలో అన్ని రాష్ట్రాలకు ఓ కేంద్ర మంత్రి ప్రాతినిధ్యం ఉంది కానీ ఏపీకి మాత్రం లేరు. ఈ సారి ఏపీ నుంచి కూడా ఓ కేంద్ర మంత్రి వస్తారన్న ప్రచారం జరుగుతోంది. బీజేపీకి రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, జీవీఎల్ ఉన్నారు. జీవీఎల్ యూపీ కోటాలో ఎంపీ అయ్యారు. సీఎం రమేష్ టీడీపీ నుంచి బీజేపీలో చేరారు. వీరిలో ఎవరికైనా చోటు కల్పిస్తారా .. లేకపోతే.. కొత్తగా ఎవరికైనా చోటు కల్పించి.. రాజ్యసభకు పంపుతారా అన్నది సస్పెన్స్ మారింది. ఓ సహాయ మంత్రి పదవి అయినా ఇవ్వకపోతే ఏపీని ఘోరంగా నిర్లక్ష్యం చేసినట్లవుతుందన్న భావన ఏర్పడుతుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

## పొత్తులపై బీజేపీ క్లారిటీ

న్యూఢిల్లీ ,జనవరి 16 :తెలంగాణ సహా రెండు తెలుగు రాష్ట్రాల్లో పొత్తులపై భారతీయ జనతా పార్టీ(బీజేపీ) స్పష్టతనిచ్చింది. అక్కడైనా, ఇక్కడైనా ఒంటరిగానే ప్రజల్లోకి వెళ్తామని తేల్చిచెప్పింది. తమతో చెలిమి కోసం ప్రేమలేఖలు, రాయబారాలు జరుగుతున్నప్పటికీ పొత్తులకు 'క్లియర్ నో' అని తెగేసి చెబుతోంది. తెలుగుదేశంతో పొత్తు గురించి ఆలోచిస్తున్నాం అంటూ వచ్చిన కథనాలను ఖండిస్తూ తెలంగాణ బీజేపీ ఇంచార్జి తరుణ్ చుగ్ ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేయగా.. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన మరికొందరు నేతలు తమ వైఖరిని పంచుకున్నారు. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)ను ఒంటరిగా బీజేపీ ఎదుర్కోవడం సాధ్యం కాదని, వారికి తెలుగుదేశం ఓటుబ్యాంకు కూడా తోడైతేనే అనుకున్నన్ని సీట్లు వస్తాయని గత కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ఇప్పటికీ తెలుగుదేశం పార్టీకి గణనీయమైన ఓటుబ్యాంకు ఉందని, అది బీజేపీకి తోడవుతుందని ఊరించే ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీ నేతలు మాత్రం ఈ ట్రాప్‌లో పడేదే లేదని తేగేసి చెబుతున్నారు. టీడీపీతో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి 2018లో ఏ పరిస్థితి ఎదురైందో అందరికీ తెలుసని, తెలిసి తెలిసి తాము ఆ పొరపాటు చేయబోమని చెబుతున్నారు. టీడీపీతో కలిస్తే ఆ పార్టీ ఓటుబ్యాంకు అదనంగా వచ్చి చేరడం మాటేమో గానీ, ఉన్న ఓటుబ్యాంకు జారిపోతుందని స్పష్టమైన అంచనాకొచ్చింది. టీడీపీతో పొత్తు అన్న ఆలోచనే బీఆర్ఎస్‌కు ఆయుధాన్ని ఇచ్చినట్టవుతుందని విశ్లేషిస్తోంది తెలంగాణలో పొత్తులు ఆశజూపి ఏపీలోనూ బీజేపీతో కలిసి నడిచేందుకు ఎదురుచూస్తున్న తెలుగుదేశం పార్టీకి కమలనాథులు ప్రతిస్పందన ఏమాత్రం సానుకూలంగా లేదు. తెలంగాణ తరహాలో ఏపీలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రాభవం తగ్గితే, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తమకు అవకాశం దొరుకుతుందని బీజేపీ ఎదురుచూస్తోంది. ఇప్పటికే తమ మిత్రపక్షంగా ఉన్న జనసేన, తెలుగుదేశం గూటికి చేరుకుంటామని సంకేతాలిస్తున్నప్పటికీ, తాము మాత్రం టీడీపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదని కమలనాథులు అంటున్నారు. నిజానికి పొత్తుల వ్యవహారాలు ఎన్నికల సమయంలోనే తెరపైకి వస్తుంటాయి. కానీ ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అటు అసెంబ్లీలో, ఇటు లోక్‌సభ సీట్ల విషయంలో ఘోర పరాజయం పాలైన తెలుగుదేశం పార్టీ, ఆ మరుక్షణం నుంచే బీజేపీతో చెలిమి కోసం అర్రులు చాస్తోంది. ఎన్నికలు ముగిసిన వెంటనే నలుగురు తెలుగుదేశం ఎంపీలు కట్టకట్టుకుని బీజేపీలో చేరడం, అందులోనూ తెలుగుదేశం పార్టీకి అన్నిరకాలుగా వెన్నుదన్నుగా నిలిచిన నేతలే పార్టీ మారడం అప్పట్లోనే అనేక సందేహాలకు తావిచ్చింది. ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు నాయుడు తన మనుషులను బీజేపీలోకి పంపించారనే ప్రచారం కూడా జరిగింది. బీజేపీ కూడా వచ్చేవారిని కాదనడం ఎందుకన్నట్టుగా చేర్చుకుంది మినహా వారికి పార్టీలో ఇచ్చిన ప్రాధాన్యత పెద్దగా లేదనే చెప్పాలి. పార్టీలో చేరిన వెంటనే తమ సొంత అజెండాను అమలుచేయాలని చూసిన నేతలకు చెక్ పెడుతూనే వచ్చింది.ఆ తర్వాత కొన్నాళ్లకు జనసేనాని తనంతట తానుగా వచ్చి బీజేపీ జాతీయ నాయకత్వాన్ని కలిసి కూటమిలో చేరడంతో వెనుక కూడా చంద్రబాబు నాయుడి హస్తం ఉండొచ్చన్న చర్చ జరిగింది. అయితే కొన్ని సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని జనసేన–బీజేపీ జట్టుకడితే ఉపయోగం ఉంటుందని కమలనాథులు భావించారు. అదే మాదిరిగా రాజకీయ ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. కానీ పవన్ కళ్యాణ్ పరోక్షంగా తాను టీడీపీతో పొత్తులు పెట్టుకుంటానంటూ తేల్చిచెప్పడంతో బీజేపీ నేతలు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టారు. ఏనాటికైనా సొంతంగా బలపడడమే అంతిమ లక్ష్యం అనుకున్నప్పుడు మరొకరికి మద్ధతిచ్చి సహకరించాల్సిన అవసరం లేదని భావిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే తెలంగాణ తరహాలోనే ఏపీలోనూ తెలుగుదేశం పార్టీ కనుమరుగైతేనే బీజేపీకి ప్రత్యామ్నాయ హోదా దక్కుతుందని బలంగా విశ్వసిస్తున్నారు.

## యూరీ, పుల్వామా దాడులను మోదీ సర్కారే ప్లాన్ చేసింది : నేషనల్ కాన్ఫరెన్స్ నేత




న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వంపై నేషనల్ కాన్ఫరెన్స్ నేత షేక్ ముస్తఫా కమల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 2016లో యూరీ దాడి, 2019లో పుల్వామా దాడులను కేంద్ర ప్రభుత్వమే ప్లాన్ చేసిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ దాడిలో మరణించిన సైనికులందరూ దళితులేనని, వారి మృతదేహాలు, ఫొటోలు కూడా గుర్తించలేదని దుయ్యబట్టారు. ఈ దాడులకు ప్రభుత్వమే ప్రణాళికలు రూపొందించిందనేది సుస్పష్టమని, ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఫొటోలను, మృతదేహాలను మనం చూడలేదని అన్నారు. అసలు ఈ మరణాలకు బాధ్యులెవరనేది తేలేవరకూ భారత ప్రభుత్వ ఏజెన్సీల వైపే అందరి సందేహాలూ కేంద్రీకృతమవుతాయని వ్యాఖ్యానించారు. ఈ దాడుల్లో మరణించిన 30, 40 మంది సైనికులందరూ దళితులేనని ముస్తఫా కమల్ పేర్కొన్నారు.

## బంగారం ఆల్‌టైం గరిష్ట స్థాయికి..!

దేశీయంగా పెండ్లిండ్ల సీజన్.. అంతర్జాతీయంగా బలహీన పడిన అమెరికా డాలర్ ఇండెక్స్.. మాంద్యం ముప్పు ఉందన్న ఆందోళనల మధ్య బంగారం నిల్వలు పెంచుకుంటున్న వివిధ దేశాల కేంద్రీయ బ్యాంకులు.. ఆఫ్రికాలో బంగారం ఉత్పత్తి తగ్గిపోవడం వంటి కారణాలతో ఫలితంగా బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల (24 క్యారట్లు) బంగారం ధర రోజురోజుకు ధగధగ మెరిసిపోతున్నది. దేశ రాజధాని న్యూఢిల్లీలో వెండి రూ.70 వేల మార్క్‌ను దాటేసింది.సోమవారం కోల్‌కతాలో మార్కెట్‌లో తులం (24 క్యారట్లు) బంగారం ధర రూ.57 వేల మార్క్‌ను దాటేసింది. కోల్‌కతాలో 10 గ్రాముల బంగారం ధర రూ.57,500 పలికింది. ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారట్ల బంగారం తులం ధర రూ.54,550కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 1916 డాలర్లు, ఔన్స్ వెండి ధర 24.22 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.తాజాగా బంగారం రోజురోజుకు పెరిగిపోవడానికి పలు కారణాలు కూడా ఉన్నాయి. దీపావళి పండుగకు ముందు డాలర్ ఇండెక్స్ 114 పాయింట్లపైనే ఉంది. కానీ ఇప్పుడు అది 102 పాయింట్లకు దిగి రావడంతో బంగారం కొనుగోలు చేయడానికి ఎక్కువ డాలర్లు ఖర్చు చేయాల్సి వస్తున్నది.

## కేశవపట్నంలో పందుల స్వైర విహారం... పట్టించుకోని పాలకవర్గం



శంకరపట్నం జనవరి 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో పందులు పంట పొలాలు నాశనం చేస్తున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. పందుల పెంపకం దారులకు విషయం చెప్పినప్పటికీ పట్టించుకోకుండా ఏదేచ్ఛగా గ్రామంలో విచ్చలవిడిగా పందుల పెంపకం జరుపుతున్నారని, ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులకు, సర్పంచ్ కు గ్రామపంచాయతీ పాలకవర్గానికి చెప్పినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత కొంతకాలంగా పలుమార్లు అధికార దృష్టికి తీసుకెళ్లినప్పటికీని వారు స్పందించడం లేదని వారన్నారు. పంట పొలాల్లోనే కాకుండా గ్రామ వీధుల్లో సైతం గుంపులు గుంపులుగా పందులు సంచరిస్తున్నాయి. అనేక రకాల రోగాలకు కారణమైన వీటిని గ్రామ వీధులనుంచి పెంపకం దారులు తీసుకెళ్లి ప్రత్యేకమైన స్థలాల్లో పెంచుకోవాలని ప్రజల అభిప్రాయపడుతున్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో వీటీ పెంపకానికి కూడా ప్రత్యేక స్థలాలు కేటాయించాలని అధికారులకు, గ్రామపంచాయతీలకు సూచించినప్పటికీ వారు ప్రభుత్వ సూచనలను కూడా బేఖాతరు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు గ్రామస్థులు కోరుతున్నారు

## ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్





షాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:మండల్ మన్మరి గ్రామంలో సర్పంచ్ సువాసిని సత్యనారాయణ డిప్యూటీ సర్పంచ్ గోపాల్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లో 8 జట్లు తలబడ్డాయి అందులో ఆరు జట్లు ఫెవిలియన్ బాటపట్టగా ఫైనల్ కు వచ్చిన రెండు జట్లు సోమవారం రోజు తలపడ్డాయి టాస్ గెలిచిన లెవన్ స్టార్ టీం కెప్టెన్ లక్ష్మణ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు రామచంద్రయ్య జట్టు 10 ఓవర్లకు గాను 48 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు బరిలోకి దిగిన లక్ష్మణ్ టీం ఇంకా ఒక్క ఓవర్ మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించారులి లిఈ సందర్భంగా బేగరి అంజయ్య మాట్లాడుతూ మూడు రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లో ఫైనల్ లో విజయ పతాకాన్ని ఎగురవేసిన లక్ష్మణ్ టీంకు కంగ్రాట్యులేషన్ తెలిపారు ఇలాగే గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి కూడా వెళ్లి ఆడే నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఓటిమినైన పాజిటివ్ గా భావించి ముందుకు వెళ్లాలని కోరారులి లిఅదేవిధంగా మూడు రోజులుగా జరిగిన ఈ టోర్నమెంట్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు ఇవ్వకుండా ఆటను స్నేహపూర్వకంగా ఆడినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా ఇన్ని రోజులు గ్రౌండ్ లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉండేవారు కాబట్టి ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఏమి లేకపోవడం సంతోషించదగ్గ విషయం ప్రతి ఆటకు ఓటమి గెలుపు అనేటివి సహజం ఓటమిని గెలుపుకు నాందిగా భావించి ముందుకు వెళ్లాలని సూచించారులి లిఅనంతరం సర్పంచ్ సుహాసిని సత్యనారాయణ డిప్యూటీ సర్పంచ్ గోపాల్ మాజీ డిప్యూటీ బందయ్య కందిమనం నరసింహులు గౌడ్ విన్నర్స్ టీంకు షీల్డ్ లతోపాటు మెడల్స్ అందజేశారు అదేవిధంగా బేగారి బందయ్య చాగంటి నరేష్ గెలుపొందిన టీంకు ఏడు వేల రూపాయల క్యాష్ రివార్డ్ అందజేశారు అదేవిధంగా బేగరి అంజయ్య మిద్దెమ్ గూడ రామచంద్రయ్య కారోబార్ పరమేష్ సతీష్ రన్నర్ టీంకు షీల్డ్ తో పాటు మెడల్స్ కూడా అందజేశారు గెలుపొందిన లక్ష్మణ్ టీం 1) విజయ్ 2) సత్యనారాయణ 3) రమేష్4) బేగరి అంజయ్య 5) బి శంకర్ 6) సాయి7) బాలకిషన్ 8) శివ నందు 9) బిక్షపతి10) నవీన్11) నరేష్ 12) భానుప్రకాష్ ఈ కార్యక్రమంలో అర్క శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ సత్యనారాయణ కందివనం నరసింహులు గౌడ్ అడ్వకేట్ నర్సింలు మల్లారెడ్డి మైపాల్ రెడ్డి పరమేష్ బేకరీ అంజయ్య బేగరి బందయ్య మిద్దెంగుడెం రామచంద్రయ్య గ్రామ పెద్దలు మిగతా టీమ్ మెంబర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వల్లం కొండ రాంబాబు



బోనకల్ ,జనవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వల్లంకొండ రాంబాబు ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు జనవరి 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరిగాయి. ఈ మహాసభల్లో ఖమ్మం జిల్లా టీఎస్ యుటిఎఫ్ కోశాధికారిగా ఉన్న రాంబాబు రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. బోనకల్ మండలంలోని పెద్ద బీరవల్లి ప్రాథమిక పాఠశాలలో రాంబాబు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ,విద్యారంగ, ఉపాధ్యాయుల పలు సమస్యల పై పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు ఎన్నిక పట్ల టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూపతి. ప్రీతం, గుగులోతు రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సదాబాబు, మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## ధాన్యం కొంటారా.. ఆత్మహత్య చేసుకోమంటారా..

**గోవిందాపురం (ఏ) గ్రామంలో ఓ రైతు ఆవేదన**



బోనకల్, జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి: ధాన్యం కొనుగోలు చేస్తారా ఆత్మహత్య చేసుకోమంటారా గోవిందపురం ( ఏ) గ్రామ రైతు అధికారులకు బహిరంగ లేఖ రాశాడు. పురుగుమందు డబ్బాతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన సంఘటన మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామంలో సోమవారం జరిగింది. బాధిత రైతు షేక్ ఫకీర్ సాహెబ్ తెలిపిన వివరాల ప్రకారం గోవిందపురం( ఏ) గ్రామంలో మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరిని సాగు చేశాడు. ఆ పొలంలో సాంబ మసూరి సాగు చేశాడు. పండించిన పంట ఇంటికి వచ్చి నెల రోజులు గడుస్తుంది. పంటకు అప్పుచేసి పెట్టుబడి పెట్టాడు. అప్పు ఇచ్చిన రుణ దాతలు పంట ఇంటికి రావడంతో ఇచ్చిన అప్పు కోసం ప్రతి రోజు తన ఇంటి చుట్టూ తిరుగుతున్నారని బాధితుడు తెలిపాడు. తన ధాన్యం విషయంపై మార్కెటింగ్ శాఖ అధికారులకు సైతం సమాచారం ఇచ్చాడు. కానీ నెల రోజులు అవుతున్న రైతు పండించిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలిపాడు. దీంతో మరో మార్గం లేక పురుగుమందు డబ్బా పట్టుకుని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగాడు. రైతు తన ధాన్యాన్ని కొనుగోలు చేస్తారా లేదా ఆత్మహత్య చేసుకోమంటారని అధికారులను ప్రశ్నించాడు. తన ధాన్యాన్ని వెంటనే అధికారులు కొనుగోలు చేయకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానని దీనికి కారణం ప్రభుత్వ, అధికారులే కారణం అని స్పష్టం చేశాడు. అధికారులు తన ధాన్యాన్ని కొనుగోలు చేసి తను అప్పుల పాలు కాకుండా ఆత్మహత్య చేసుకోకుండా కాపాడుతారో, తన శవాన్ని సంక్రాంతి పండుగకు సంక్రాంతి పండుగకు బహుమతిగా అందుకుంటారో అధికారులే తేల్చుకోవాలని స్పష్టం చేశాడు. ఇకనైనా అధికారులు స్పందించి మరల ఇలాంటి సంఘటనలు మండలంలోని ఏ రైతుకు జరగకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని బాధితుడు అధికారులను వేడుకుంటున్నాడు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | – | మేడిపల్లి | – | 9346970159 |
| వెంకటస్వామి | – | మంచిర్యాల | – | 9515048103 |
| ఎం. గైబులు | – | వికారాబాద్ | – | 9704570475 |
| టి.రాంబాబు | – | శేర్లింగంపల్లి | – | 6301925113 |
| సత్య కిషోర్ | – | అమీర్‌పేట | – | 6309723472 |
| బోడ మనోహర్ నంద | – | కరీంనగర్ | – | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | – | ఖమ్మం | – | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | – | మధిర | – | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | – | పాలేరు | – | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | – | మధిర రూరల్ | – | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | – | ఎర్రుపాలెం మండలం | – | 8501020885 |
| బుక్య.శ్రీను | – | బోనకల్ | – | 8688810293 |
| సి.మల్లేష్ | – | ఇబ్రహీపట్నం | – | 9618028334 |
| దుంపాల రాజేష్ | – | మేడ్చల్ | – | 9000178307 |
| వై.నర్సింహులు | – | తాండూరు | – | 7207677049 |
| టి.సురేష్ చారీ | – | ఆసిఫాబాద్ | – | 9000983108 |
| డి.భాస్కర్ | – | బెల్లంపల్లి | – | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | – | జన్నారం రూరల్ | – | 9493314399 |
| గొట్టె సురేందర్ | – | మంచిర్యాల టౌన్ | – | 9248528680 |
| గొడ్లబాబూరావు | – | తల్లాడ | – | 9848236015 |
| ఎల్.వెంకట్ | – | మందమర్రి | – | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | – | కేతనపల్లి | – | 9701844456 |
| సాయిబాబు | – | భద్రాద్రి కొత్తగూడెం | – | 9603149645 |
| ఎన్.బందయ్య | – | చేవెళ్ల | – | 9959032940 |
| నరేందర్ | – | చేవెళ్ల | – | 9490148304 |
| ఎం.పరమేష్ | – | శంకరపల్లి | – | 7989723793 |
| ఊదిరి మహేష్ | – | చౌటుప్పల్ | – | 9550941419 |
| జి.అర్జున్ | – | శంకరపట్నం | – | 7386777544 |
| ఎం.యాదయ్య | – | చేవేళ్ల నియోజకవర్గం | – | 8328236516 |
| ఎం.మురళీ | – | షాబాద్ | – | 9989770468 |


## జిలుగుమాడు గ్రామ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ ప్రారంభం



మధిర జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి జలుగు మాడు గ్రామ యూత్ ఆధ్వర్యంలోముగ్గుల పోటీలను ప్రారంభించిన మున్సిపాలిటీ పరిధిలోని జిగుమాడు గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సందర్భంగా మెగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ ముగ్గుల పోటీలను గ్రామ ప్రముఖులు కృష్ణ, యరదేశి మల్లికార్జునరావు యన్నం రజిని రావూరి రంగారావు తిరువేదుల వెంకటేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ కాశీ రావు, దోర్నాల వెంకటరవి, దోర్నాల గోపయ్య సంపసాల రామకృష్ణ వేల్పుల కొండ దోర్నాల మణి బాబు దోరణాల శ్రీను దోర్నాల జాను తదితరులు పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంవారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి రోజు ముగ్గుల పోటీలు నిర్వహించటం వారికి అభినందనలు తెలుపుతూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ఈరోజు సాయంత్రం బహుమతులు ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కోట్ పల్లి ప్రాజెక్టులో విహారయాత్ర విషాదం

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి**

**మృతులు జగదీష్ లోకేష్ రాజేష్ వెంకటేష్**

**నిఘా వ్యవస్థ నిర్లక్ష్యంతో పర్యాటకులు మృత్యువాత**



వికారాబాద్ బ్యూరో 16 జనవరి ప్రజా పాలన : కోట్ పల్లి ప్రాజెక్టులో విహారయాత్ర కాస్త విషాదాంతంగా ముగిసింది. సోమవారం పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ గ్రామ యువకులు జగదీష్ (24), లోకేష్ (28), రాజేష్ (24), వెంకటేష్ (25) పండగ పూట సరదాగా గడిపేందుకు కోటపల్లి ప్రాజెక్టుకు వెళ్లారు. ఈతకు దిగి నలుగురు యువకులు మృతి చెందారు. ఒడ్డున ఈదుతూ ప్రమాదవశాత్తూ లోతు ఎక్కువగా ఉన్న ప్రదేశంలో మునిగిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు గుర్తించి మృతదేహాలను వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కోటిపల్లి ప్రాజెక్టులో విహారయాత్రకు వచ్చే పర్యాటకులను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు నిర్వాహకులదేనని బాధిత కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకుల తప్పిదం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని స్థానికులు ధ్వజమెత్తారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జరిగిన ప్రమాదంపై వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆరా తీస్తున్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 16 జనవరి ప్రజా పాలన : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మేరకు ఆనంద్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నత అధికారులతో వికారా బాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కంటి వెలుగు పథకం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కంటి వెలుగు పథకం గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కంటి సమస్య ఉన్న ప్రతి పౌరునికి ఉచితంగా అద్దాలు సమకూర్చడం జరుగుతుందన్నారు.సర్జరీలు, ఇతర చికిత్సలను ఉచితంగా చేస్తారని స్పష్టం చేశారు. సాధారణ కంటి వ్యాధులకు మందులను సమకూర్చి,హానికరమైన కంటి వ్యాధుల నివారణపై నియోజకవర్గంలోని ప్రజలందరికి అవగాహన కల్పించాలన్నారు. క్యాంపుల నిర్వహణకు పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో.. ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ చైర్ పర్సన్ కు 9 ఫిర్యాదులు

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



వికారాబాద్ బ్యూరో 16 జనవరి ప్రజా పాలన : సోమవారం నాటి డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమానికి 9 ఫిర్యాదులు వచ్చాయని వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. రాజీవ్ గృహకల్ప కాలనీలో ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని కాలనీవాసులు కోరారు. స్పందించిన చైర్ పర్సన్ ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్న లిడయల్ యువర్ చైర్ పర్సన్‌లి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ముందు వారంలో 20 ఫిర్యాదులు రాగా, అందులో 6 సమస్యలను పూర్తిగా పరిష్కరించామని స్పష్టం చేశారు. 10 ఫిర్యాదులు నిధులతో కూడుకున్నవని వివరించారు. 4 సమస్యలు కుక్కల బెడద గురించి వచ్చాయని చెప్పారు. కుక్కల బెడద సమస్య పరిష్కారానికి గత వారం యానిమల్ బర్త్ సెంటర్ దగ్గరికి వెళ్లి ఈ సమస్యను నియంత్రించాలని నిర్వాహకులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొహీనుద్దీన్, టిపిఎస్ వేణు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు రాజీవ్ గృహకల్పలో ప్రమాదకరంగా మారిన చెట్లను పరిశీలించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని చైర్ పర్సన్ ఆర్ అండ్ బి సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ జైదుపల్లి మురళి, కౌన్సిలర్ చందర్ నాయక్, నాయకులు విజయేందర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, ఆర్ అండ్ బి సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు 19 నుండి ప్రారంభం

## రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



వికారాబాద్ బ్యూరో 16 జనవరి ప్రజాపాలన : జిల్లాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జనవరి 19న ఉదయం 9 గంటల నుంచి చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్ లను ఆదేశించారు. సోమవారం మంత్రి హరీష్ రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి , రాష్ట్ర సీఎస్ శాంతికుమారి , డీజిపి అంజనీ కుమార్ వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతలు హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యల పై అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇది చాలా సున్నితమైన కార్యక్రమం అని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు తగిన భద్రత కల్పించాలని మంత్రి తెలిపారు. జనవరి 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని, జిల్లాలలో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు,జడ్పీ చైర్మన్లు జెడ్పిటిసి, ఎంపీపీలు , ఎంపిటిసి, సర్పంచులు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలలో కలెక్టర్, డిఎంహెచ్ఓ వాట్సాప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో ఉన్న వైద్య బృందాలు సమీప పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్ లో నైట్ హాల్ట్ చేసేలా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని, ఉదయం 8-45 వరకు తప్పనిసరిగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్ చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ కంటే ముందుగా సంబంధిత ఆశా, ఎఎన్ఎం లు పర్యటించి షెడ్యూల్ వివరాలు తెలియజేస్తూ కంటి వెలుగు పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఎంపిఒ, ఎంపిడిఓ లు, తహసిల్దార్ లు, మండల ప్రత్యేక అధికారి ప్రతి రోజూ వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని, జిల్లా స్థాయిలో డిఎంహెచ్ఓ, ఇతర ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,లి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రణాళిక బద్ధంగా ప్రజలు క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గతంలో కంటే బృందాల సంఖ్యను రెట్టింపు చేసినందున అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చే విధంగా అధికారులు పనిచేయాలని, ప్రజలకు సౌకర్యార్థంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని , చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్త వహించాలని ఆమె సూచించారు.

కంటి వెలుగు ను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు : జిల్లా కలెక్టర్ నిఖిల

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులతో మాట్లాడుతూ.. ఈనెల 19 నుండి జిల్లాలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగానే వివరాలను తయారు చేసుకుని ప్రణాళిక బద్ధంగా శిబిరాలను నిర్వహించాలని అన్నారు. రోజుకు గ్రామీణ, మున్సిపాలిటీ పరిధిలో ఉదయం, సాయంత్రం కలిపి 120-130 కంటే తక్కువ కాకుండా కంటి పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మునిసిపాలిటీలలో ప్రజలు ఇళ్లల్లో ఉండే విధంగా, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కంటి వెలుగులో ప్రజా ప్రతినిధులను, కౌన్సిలర్లను భాగస్వామ్యం చేసి వారి సహకారంతో కార్యక్రమం ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పంచాయతీ, జిల్లా ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేస్తూ బిల్ కలెక్టర్లు, వార్డ్ అధికారులు, వార్డ్ ప్రత్యేక అధికారులు, మెడికల్ అధికారులు, మెడికల్ సూపర్వైజర్లు, పీహెచ్సీ సిబ్బంది , ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్ల సేవలను కూడా తీసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో జడ్పీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులతో పాటు విలేజ్ రెవెన్యూ అధికారుల, ఫీల్డ్ అసిస్టెంట్, చౌక ధర దుకాణాల డీలర్ల తో సమావేశాలు ఏర్పాటు చేసుకుని అందరిని భాగస్వాములను చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని ఆమె సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ , జిల్లా వైద్యాధికారి పాల్వన్ కుమార్, డిపిఓ తరుణ్ కుమార్, అడిషనల్ ఎస్పీ రషీద్, వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపల్ కమిషనర్లు శరత్ చంద్ర , శ్రీనివాసన్, ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## యువజన సంఘం అద్వర్యంలో ముగ్గుల పోటీలు



శంకరపట్నం జనవరి 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కలువల గ్రామంలో భోగి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా శంకరపట్నం మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులికోట రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిలువాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భోగి,సంక్రాంతి పండుగలు తెలంగాణ ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని అయన అన్నారు.అనంతరం ముగ్గులో పోటీ కార్యక్రమంలో పాల్గొన్నా మహిళాలకు అయన బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కలువల గ్రామ సర్పంచ్ దాసరపు భద్రయ్య, వీణవంక శిశుమందిర్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసూన, ఉప సర్పంచ్ గంగారాం, గద్దపాక గ్రామ కో- ఆప్షన్ నెంబర్ పులికోట మహేందర్, అంబేద్కర్ సంఘం యువజన నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రంజిత్ రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు

### మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అఫ్జల్ షకీల్



వికారాబాద్ బ్యూరో 16 జనవరి ప్రజాపాలన : మకర సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపామని మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అఫ్జల్ షకీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అఫ్జల్ షకీల్ మాట్లాడుతూ మర్యాద పూర్వకంగా కలిసి శుభాభివందనాలు చెప్పామని అన్నారు.మున్సిపల్ అభివృద్ధికి శాయశక్తులా సహకారం అందించాలని కోరామన్నారు. స్పందించిన ఎంపి వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నా పూర్తి సహకారం ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎంఐఎం నాయకుడు షరీఫ్, మైనార్టీ నాయకులు సిద్ధిక్ ఫారూఖ్ ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.

## దానంలో ఉత్తమమైన దానం అన్నదానం



మధిర జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయం ప్రతి సోమవారం భక్తుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈరోజు దాత పరిశా శ్రీనివాసరావు నాగలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదాన వితరణ చేసినారు ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ఈశ్వరుని కృపతో, ఈరోజు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నందుకు నాకు అవకాశం ఇచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రతి ఒక్కరు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమం చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరావు, పబ్బతి రమేష్ రాజేశ్వరి దంపతులు భక్తులు మైనీడి జగన్మోహన్ రావు వేముల వీరభద్రరావు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు



మధిర రూరల్ జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర సేవా సమితి ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఆజాద్ రోడ్డు నందు రంగవల్లికలు ముగ్గుల పోటీలు అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినైంది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మొండితోక లత,స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ రామనాథం , జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు , అతిథులు పాటిబండ్ల సత్యం బాబు కరివేద సుధాకర్ బోయపాటి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, పల్లపోతు వెంకటేశ్వర్రావు, అరిగ శ్రీనివాసరావు, చేతుల మీదుగా మొదటి బహుమతి కోట షర్మిల, 5000 రూపాయలు దాతలు శ్రీ పబ్బతి వెంకట రవికుమార్ , ద్వితీయ బహుమతి శ్రీమతి రామోజు రమాదేవి, 4000 రూపాయలు దాతలు శ్రీ వేమూరి సునీల్ కుమార్ రిటైర్డ్ ఏ సి టి ఓ, తృతీయ బహుమతి 3000 రూపాయలు ఎం శృతిలయ దాతలు శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్ వై విద్యాసాగర్ , చతుర్ద బహుమతి 2500 రూపాయలు జి రక్షిత దాతలు శ్రీ యరగొర్ల శ్రీనివాసరావు సురేష్ , పంచమ బహుమతి 2000 రూపాయలు సిహెచ్ ప్రీతి దాతలు శ్రీ కోనా ధని కుమార్ ఆర్థిక సహకారంతో నగదు బహుమతి అందచేయబడినది ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్స్ 54 మంది, బెస్ట్ కన్సోలేషన్స్ 52 మందికి బహుమతులు, స్వీట్స్, అందజేసినారు పాల్గొన్న ప్రతి మహిళకు కూల్ డ్రింక్స్, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు దాత పసుమర్తి సుబ్బారావు అందజేసినారు ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి కమిటీ సభ్యులు అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కోమటిడి శ్రీనివాసరావు, మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, యర్రా లక్ష్మణ్, వందనపు శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, బసవరాజు వాసుదేవరావు, కోమటి సుధాకర్, ఎస్కే సైదా, నకిరికండి గోవిందు, కోనా నరసింహారావు, వేల్పుల పవన్ కళ్యాణ్, చలవాది శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ గత 22 సంవత్సరములు పూర్తి చేసుకొని 23 వ సంవత్సరం అడుగడుతున్న సందర్భంగా, సేవా సమితి చేపడుతున్న కార్యక్రమాలలో ముగ్గుల పోటీ అత్యంత ఘనంగా నిర్వహించడం హర్షనీయమని నిర్వాహకులకు మరియు ఇక్కడికి విచ్చేసిన ప్రతి మహిళ సభ్యురాలికి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కర్నాటి వీరభద్రారెడ్డికి అరుదైన గౌరవం



తల్లాడ, జనవరి 16 (ప్రజాపాలన న్యూస్):ఖమ్మంజిల్లా పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామ నివాస కర్నాటి వీరభద్రారెడ్డికి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. మానవ హక్కుల పరిరక్షణ సమితి రథసారథి జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అంది%శీ%చి అభినందించిన నేషనల్ వైస్ చైర్మన్ చాలమల హైమావతి. ఈ సందర్భంగాఅవార్డ్ గ్రహీత కర్నాటి వీర భద్రారెడ్డి మాట్లాడుతూ తాను పేద ప్రజలకు చేస్తున్నా సేవలను గుర్తించి ఈ అరుదైన గౌరవాన్ని అందించారని తెలిపారు. పలు సంస్థల అధినేతలకు వీరభద్ర రెడ్డి ధన్యవాదాలు, కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డ్ గ్రహీత కర్నాటి వీరభద్రారెడ్డి, చలమాల హైమా వతీ, మాధవ్, ఎన్ జీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు మండల పరిధి లోని విశ్వ నాథ్ పూర్ గ్రామంలో ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్





ప్రజాపాలన కొందుర్గు :కొందుర్గు మండల పరిధి లోని విశ్వ నాథ్ పూర్ గ్రామంలో గత 3 సంవత్సరాల నుండి దాతల సహకారంతో నిర్వహి స్తున్న క్రికెట్ పోటీలలో భాగంగా ఈసారి గత 5 రోజుల నుండి ప్రారంభము కాబడి. ఆదివారం రోజు ఫైనల్ మ్యాచ్ లో కూర వేంకటేష్ క్యాప్టెన్ టీమ్ మొదటి విజేత జట్టు గెలువడం, రెండవ జట్టు ఎర్ర సుధాకర్ రెడ్డి క్యాప్టెన్ టీమ్ రన్నర్ గా గెలువడం జరిగింది.. ఈ సందర్భంగా టీమ్ ఆర్గనైసర్ లు నాయని బాల్ రెడ్డి, పలే మోని గోపాల్ తదిరులు కలసి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు. వారు మాట్లాడుతూ క్రికెట్ పోటీలకు సహకరించి మొదటి బహుమతి లంకాల రామ కృష్ణా రెడ్డి,11,500 వేలు రెండవ బహుమతి 5,000 వేలు పోతురాజు గోపాల్ మండల ఎంపీపీ పోతు రాజు జంగయ్య కుమారుడు అందివ్వడం జరిగింది అలాగే క్రికెట్ ఆడే క్రీడాకారులకు టిషర్ట్స్ గ్రామానికి చెందిన రాజనర్సింహా రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి పుట్ట శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం, మొదలగు వారు అందించ్చారు అని అన్నారు. బ్యాట్స్, ఆట వస్తువులు సత్యం రెడ్డి, భాల్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి అనీల్ రెడ్డి, టెంట్ సామానులు భూపాల్ గౌడ్ ఇవ్వడం జరిగింది అని 5 టీమ్ లకు గాను క్యాప్టెన్ లుగా కూర వేంకటేష్, సుధాకర్ రెడ్డి, పవన్ కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి వ్యవహరించడం జరిగింది అని ఈ క్రికెట్ పోటీలకు సంహరించిన యువత ను ప్రొస్సహించిన అందరికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది... ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ కృష్ణా రెడ్డి, శివా రెడ్డి, భూపాల్ గౌడ్, నాగలింగం, శ్రీశైలం, యాదమ్మ, సరిత, కూర బాలంజ నేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు .

## కొత్త కొండ జాతరకు ఎడ్లబండ్లతో బయలుదేరిన కరీంపేట ప్రజలు



శంకరపట్నం జనవరి 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో సంక్రాంతి పర్వదినమున పురస్కరించుకొని నిర్వహించే కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు కరీంపేట నుండి శనివారం ఎడ్లబండ్లు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ప్రతి సంవత్సరం గ్రామానికి చెందిన అంకతి కుటుంబ సభ్యులు ఎడ్ల బండ్లను కట్టి గ్రామంలో డప్పు వాయిద్యాల మధ్య కాగడాలు చేతపట్టి ఎడ్ల బండ్లతో ఊరేగింపుగా జాతరకు బయలుదేరుతారు. గ్రామస్తులు టెంకాయలు కొట్టి గండ దీపాలకు నూనె పోసి మొక్కులు చెల్లించుకుంటారు. మతాలకతీతంగా ముస్లిం మతస్తులు కూడా మొక్కులు చెల్లించుకోడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో అంకతి కుటుంబ సభ్యులు అంకతి రాజయ్య, భద్రయ్య కనుకయ్య, కుమారస్వామి, ఐలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి సంక్రాంతి ముగ్గులతో ఘనస్వాగతం పలికిన ప్రజలు



శంకరపట్నం జనవరి 14 ప్రజాపాలన రిపోర్టర్: మానకొండూర్ శాసనసభ్యుడు డా.రసమయి బాలకిషన్ కి శనివారం నియోజకవర్గ ప్రజలు సంక్రాంతి ముగ్గులతో ఘనస్వాగతం పలికారు.పండుగ రోజు సైతం ప్రజాసేవే లక్ష్యంగా తొలిపొద్దు పర్యటనలో భాగంగా ఆయన తిమ్మాపూర్ మండలంలోని పొరండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, పోలంపల్లి, నర్సింహుల పల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు.అభిమాన నాయకుడు తమ గ్రామానికి వస్తున్నాడనే సమాచారం అందుకున్న ఆడ బిడ్డలు సంక్రాంతి పండుగ సంధర్భంగా ఎమ్మెల్యే రసమయన్నకు సుస్వాగతం, రసమయన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అందమైన ముగ్గులు వేసి ఘనస్వాగతం పలికి తమ ఆప్యాయతను చాటుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ప్రజలతో మమేకమవుతూ గ్రామాల అభివృద్ధిపై చర్చిస్తూ వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే రసమయి తొలిపొద్దు పర్యటన కొనసాగించారు.



## చరణ్ వచ్చేశాడోచ్..!



మెగా పవర్ స్టార్ రాం చరణ్ హైదరాబాద్ వచ్చారు. కొద్దిరోజులుగా ఆర్.ఆర్.ఆర్ ప్రమోషన్స్ కోసం యూఎస్ వెళ్లిన చరణ్ ఈరోజు మార్నింగ్ హైదరాబాద్ లో ల్యాండ్ అయ్యారు. ఆర్.ఆర్.ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు గోల్డెన్ గ్లోబ్ అవార్డు రాగా ఆ ఈవెంట్ కోసం ఆర్.ఆర్.ఆర్ టీం మొత్తం వెళ్లింది. రాజమౌళి ఫ్యామిలీతో పాటుగా ఎన్.టి.ఆర్ రాం చరణ్ లు కూడా సతీ సమేతంగా యూఎస్ వెళ్లారు. ఇక అక్కడ మన వాళ్ల హంగామా తెలిసిందే.ట్రిపుల్ ఆర్ సినిమాను హాలీవుడ్ మేకర్స్ కూడా ప్రత్యేకంగా ప్రశంసిస్తూ సినిమా గురించి గొప్పగా చెబుతున్నారు. ఇక వాటితో పాటుగా గోల్డెన్ గ్లోబ్ సినీ క్రిటిక్స్ అవార్డులు ప్రత్యేకత తెచ్చాయి. ఈ అవార్డు వేడుకల్లో హాలీవుడ్ ప్రముఖ దర్శక నిర్మాతలు పాల్గొన్నారు. వారితో మన తెలుగు హీరోలు మీట్ అవ్వడం ప్రత్యేకమైన సందర్భంగా చెప్పుకోవచ్చు. తెలుగు సినిమాకు హాలీవుడ్ అవార్డ్ అందించేలా చేసిన రాజమౌళి గురించి ఎంత చెప్పినా తక్కువే.యూఎస్ లో ఆర్.ఆర్.ఆర్ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ ని ప్రత్యక్షంగా చూసి అందులో నటించిన ఎన్.టి.ఆర్ రాం చరణ్ ఎంజాయ్ చేశారు. ఇక అవార్డుల వేడుక ముగియగా రీసెంట్ గా ఎన్.టి.ఆర్ హైదరాబాద్ చేరుకోగా చరణ్ ఈరోజు ఉదయం భాగ్యనగరానికి వచ్చారు. చరణ్ తో పాటు ఉపాసన కూడా ఉన్నారు. ఇక చరణ్ నెక్స్ట్ సినిమా విషయానికి వస్తే శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో వస్తుంది. సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ ఇయర్ సమ్మర్ కి రిలీజ్ ప్లానింగ్ తో సినిమా షూటింగ్ చేస్తున్నారు. ప్రస్తుతానికి 70 శాతం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి త్వరలో ఫస్ట్ లుక్ టీజర్ రిలీజ్ చేస్తారని టాక్.

## రిటైర్మెంట్ హోమ్ పై చిరు ఫ్యాన్స్ కి క్లారిటీ వచ్చేసిందా?



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'వాల్తేరు వీరయ్య'. సంక్రాంతి బరిలో భారీ స్థాయిలో విడుదలైన ఈ మూవీ థియేటర్లలో అభిమానులకు పూనకాలు తెప్పిస్తోంది. చిరుని చాలా ఏళ్ల తరువాత వింటేజ్ లుక్ లో చూడటంతో ఫ్యాన్స్ ఓ రేంజ్ లో సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. బాబి దర్శకత్వం వహించిన ఈ మూవీలో శృతిహాసన్ చిరుకు జోడీగా నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ తాజాగా వంద కోట్ల క్లబ్ లో చేరడం విశేషం.ఇదిలా వుంటే మెగాస్టార్ చిరంజీవి తన రిటైర్మెంట్ తరువాత ఏపీలోని భీమిలిలో సెటిలైతున్నట్టుగా ప్రకటించిన విషయం తెలిసిందే. భీమిలి రోడ్డులో కొంత స్థలాన్ని కొన్నానని తన రిటైర్మెంట్ హోమ్ కన్ స్ట్రక్షన్ ని త్వరలోనే ప్రారంభిస్తానని వెల్లడించారు. దీంతో రక రకాల ఊహాగానాలు పుట్టుకొచ్చాయి. హైదరాబాద్ లో సకల సౌకర్యాలతో సువిశాలమైన ఇల్లు వుండగా చిరంజీవి ఏపీలోని భీమిలి రోడ్డులో ఇల్లు కట్టుకోవడం ఏంటీ? రిటైర్మెంట్ తరువాత ఏపీకి రావడం ఏంటీ? అనే అనుమానాలు మొదలయ్యాయి.ఆంధ్ర ప్రదేశ్ ప్రజలని మభ్య పెట్టడంలో భాగంగానే చిరు ఇలా ప్రకటించారని కొంత మంది కామెంట్ లు చేస్తున్నారు. అయితే రీసెంట్ గా మరో ఇంటర్వ్యూలో దీనిపై చిరు ఇండైరెక్ట్ గా వివరణ ఇచ్చారు. తనకు ఓటు హక్కు వున్న రాష్ట్రంలో తాను భాగం అని పొరుగు రాష్ట్ర రాజకీయాలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అంతే కాకుండా పొరుగు రాష్ట్ర రాజకీయాలపై తాను స్పందించనున్నారు. ఈ నేపథ్యంలో వైజగ్ లో సొంతంగా ఇల్లు నిర్మించాలనుకోవడానికి ప్రధాన కారణం ఏంటని పలువురు చిరుని ప్రశ్నిస్తే ఆసక్తికర సమాధానం చెప్పారు. భీమలిలో మేము భూమిని కొన్నాం. అది పెద్ద విషయం ఏమీ కాదు. రామ్ చరణ్ గోవాలోనూ ఇల్లు వుండాలని కోరుకుంటున్నాడు. ఇప్పటికే దానికి సంబంధించిన సన్నాహాలు మొదలు పెట్టాడు కూడా. అంతే కాకుండా ఊటీలోనూ ఓ ఇల్లు ఉండాలనుకుంటున్నాను. అది దాదాపుగా పూర్తయిపోయిందని ఈ రెండింటి తరువాతే వైజాగ్ లోని భీమలి రోడ్డులో ఇల్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు చిరు. చిరు ప్రకటనతో అభిమానులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారట. కారణం ఇతర రాష్ట్రాల్లో ఎలాగైతే చిరు చరణ్ ప్రత్యేకంగా ఇల్లని నిర్మిస్తున్నారో అలాగే ఏపీలోనూ నిర్మించాలనుకుంటున్నారని అంతే కానీ ఏపీకి షిఫ్ట్ కావాలన్న ఆలోచన చిరుకు గానీ చరణ్ కి గానీ లేదని అసలు విషయం తెలిసి ఫ్యాన్స్ వాపోతున్నారట.

## విజయ్ కు 100 కోట్లు ఇచ్చి ఏం లాభం?



టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఎలాంటి సినిమాలు తెరపైకి తీసుకువచ్చినా కూడా అందులో తప్పకుండా ఆడియన్స్ ను కనెక్ట్ చేసే ఎన్నో అంశాలు ఉంటాయి. అయితే ఇటీవల కాలంలో మాత్రం ఆయనకు స్టార్ హీరోలు డేట్స్ ఇస్తూ ఉండడంతో కమర్షియల్ ఫార్మాట్లోనే సేఫ్ జోన్ లో వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో పూర్తిస్థాయిలో కొన్ని కమర్షియల్ సినిమాలు అంతగా సక్సెస్ కావడం లేదు.ఇక దిల్ రాజు విజయ్ తో చేసిన వారసుడు సినిమా ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో లాభాల్లోకి రావడం కాస్త కష్టంగానే అనిపిస్తుంది. తమిళంలో ఈ సినిమాను మొత్తం థియేట్రికల్ హక్కులను అమ్మేసి సేఫ్ జోన్ లోకి వచ్చేసి తెలుగులో మాత్రం చాలా ఏరియాలో సొంతంగా విడుదల చేసుకున్నాడు. అయితే ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు రోజుల్లో 6.4 కోట్ల షేర్ కలెక్షన్స్ సొంతం చేసుకుంది.మొత్తంగా అయితే వారసుడు సినిమా ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 14 కోట్ల రేంజ్ లో బిజినెస్ చేసింది. అంటే 15 కోట్ల బ్రేక్ బ్రేక్ ఈవెన్ అందుకుంటేనే లాభాల్లోకి వచ్చినట్లు. ఇక ఇప్పటివరకు వారసుడు 6.4 కోట్ల షేర్ మాత్రమే అందుకుంది కాబట్టి ఇంకా సక్సెస్ కావాలి అంటే 8.6 కోట్ల షేర్ కలెక్షన్స్ రావాలి. ఒక విధంగా ఈ సినిమాకు ప్రమోషన్స్ తక్కువ స్థాయిలో చేయడం డ్యామేజ్ అయ్యింది. విజయ్ కు 100 కోట్ల రెమ్యునరేషన్ ఇచ్చిన దిల్ రాజు ఒక్కరోజు తెలుగులో ఒక చిన్న మీటింగ్ పెట్టిన కూడా కలెక్షన్స్ ఎంతో కొంత పెరిగేవి.

## మలయాళ దర్శకుడికి సూర్య గ్రీన్ సిగ్నల్?



విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న తమిళ స్టార్ హీరో సూర్య చేస్తున్న దాదాపు అన్ని సినిమాలు వైవిధ్యభరితంగా ఉంటున్నాయి. ఇప్పుడు ప్రేక్షకులందరూ ఓటీటీ ద్వారా ప్రపంచ స్థాయి కంటెంట్ కు బాగా దగ్గర అయిపోయిన నేపథ్యంలో పక్కా కమర్షియల్ లేదా రొటీన్ మాస్ మసాలా ఎంటర్టైనర్ లాంటి సినిమాలు చేయడానికి సూర్య ఆసక్తి చూపించడం లేదు. అందుకే ఆయన చేస్తున్న దాదాపు అన్ని సినిమాల్లో ఏదో ఒక వైవిధ్యమైన పాయింట్ ఉండేలా చూసుకుంటున్నాడు.సూర్య తన 42వ సినిమాతో ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. సిరుత్తై శివ దర్శకత్వంలో ఆయన 42వ సినిమా తెరకెక్కుతోంది. స్టూడియో గ్రీన్ అలాగే యూవి క్రియేషన్స్ బ్యానర్ల మీద సంయుక్తంగా ఈ సినిమా భారీ ఎత్తున రూపొందుతోంది. దాదాపు పది భాషల్లో ఈ సినిమా రిలీజ్ చేసే ప్రయత్నాలు అయితే చేస్తున్నారు మేకర్స్. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఇప్పుడు సూర్య మలయాళ డైరెక్టర్ తో జతకట్టేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మలయాళ డైరెక్టర్ లిజో జోస్ పెల్లిస్సేరీతో సూర్య ఒక సినిమా చేసే అవకాశం ఉందని అంటున్నారు.మలయాళంలో అంగమలై డైరీస్ జల్లికట్టు వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న లిజో జోస్ తాజాగా సూర్యకి ఒక కథ చెప్పారని తెలుస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో లిజో జోస్ వెల్లడించారు. తాను చెప్పిన ప్లాట్ కి సూర్య ఇంప్రెస్ అయ్యారు కానీ... కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రాజెక్టు ఇంకా పట్టాలెక్కలేదు అని ఆయన చెప్పుకొచ్చారు. నిజానికి ప్రస్తుతం లిజో జోస్ మోహన్ లాల్ తో ఒక సినిమా చేస్తున్నారు. ఈ మధ్యనే మోహన్లాల్తో మలైకోట్టై వాలిబన్ అనే చిత్రాన్ని లిజో జోస్ ప్రకటించారు.మరోపక్క సూర్య 42వ సినిమా పూర్తి అయిన తర్వాత వెట్రిమారన్ దర్శకత్వంలో ఒక సినిమా చేయాల్సి ఉంది. అయితే డైరెక్టర్ 'బాల'తో చేస్తున్న సినిమా నుంచి బయటకు వచ్చేశానని సూర్య ప్రకటించిన తర్వాత మరో సినిమా ప్రకటించలేదు. కాబట్టి ఈ మలయాళ దర్శకుడితో సినిమా సూర్య తన 44వ సినిమా చేసే అవకాశం ఉందని తమిళ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## అత్తారింట పుష్పరాజ్ సంక్రాంతి సంబరాలు!



ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు జోరుగా జరిగాయి. ఈ పండగ కోసం సిటీల్లో వున్నా జనాలు అంతా సొంతూళ్లకు వెళ్లిపోయారు. అక్కడ తమ ఫ్యామిలీస్ తో కలిసి సంక్రాంతి పండగని సెలబ్రేట్ చేసుకున్నారు. కనుమ రోజుని కూడా అదే స్థాయిలో జరుపుకుంటూ పండగ వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. సామాన్యులతో పాటు స్టార్స్ కూడా సంక్రాంతిని ప్రత్యేకంగా జరుపుకోవడం తెలిసిందే.టాలీవుడ్ సెలబ్రిటీలు కూడా సంక్రాంతిని ప్రత్యేకంగా జరుపుకుంటున్నారు. నందమూరి బాలకృష్ణ ఫ్యామిలీ మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఫ్యామిలీస్ తో కలిసి ప్రతీ ఏడాది సంక్రాంతి సంబరాల కోసం నారా వారి పల్లెకు వెళ్లడం.. అక్కడి వారితో కలిసి పండగ జరుపుకోవడం తెలిసిందే. జనవరి 15న కనుము పండగని కూడా పూర్తి చేసుకుని బాలకృష్ణ ఫ్యామిలీ హైదరాబాద్ చేరుకోబోతోంది.ఇక వీరి తరహాలోనే విజయ్ దేవరకొండతో పాటు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు తమ ఫ్యామిలీస్తో ప్రత్యేకంగా ఈ సంక్రాంతిని సెలబ్రేట్ చేసుకున్నారు. అందరి లాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ సంక్రాంతిని ఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకోవడం విశేషం. ఈ పండగ వేళ అల్లు అర్జున్ తన భార్య స్నేహారెడ్డి ఇద్దరు పిల్లలతో కలిసి తన అత్తగారింట్లో సందడి చేశారు. ఆ ఫ్యామిలీకి సంబంధించిన వారితో కలిసి పండగ వేడుకల్లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను అల్లు అర్జున్ వైఫ్ అల్లు స్నేహారెడ్డి సోషల్ మీడియా ఇన్ స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట సందడి చేస్తున్నాయి. ఈ ఫొటోల్లో అల్లు అర్జున్ లాంగ్ హెయిర్ తో వైలెట్ కలర్ క్యాజువల్ డ్రెస్ లో కనిపించాడు. ఇదిలా వుంటే అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప 2' రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఇటీవల ఐదు రోజుల పాటు షూటింగ్ చేసిన సుకుమార్ మధ్యలో బ్రేకిచ్చారు.

## నాని దసరా హడావుడి అప్పుడే!



నేచురల్ స్టార్ నాని చాలా గ్యాప్ తర్వాత దసరా మూవీతో ప్రేక్షకుల ముందుకి రావడానికి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా లెవల్ లో నాని దసరా మూవీతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. ఈ సినిమాపై నాని చాలా నమ్మకాలు పెట్టుకున్నాడు. మొదటి సారి ఫుల్ మాస్ లుక్ లోకి ఈ సినిమా కోసం నాని మారిపోయాడు.ఇక నాని కెరియర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది.ఏకంగా 70 కోట్ల వరకు ఈ సినిమాపై నిర్మాత శ్రీనివాస్ చెరుకూరి పెట్టుబడి పెట్టారు. ఇక ఈ మూవీలో నానికి జోడీగా కీర్తి సురేష్ నటించింది. సముద్రఖని సాయి కుమార్ కీలక పాత్రలలో కనిపించబోతున్నారు. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాతో దర్శకుడిగ పరిచయం అవుతున్నాడు. కొత్త హీరో మీద నమ్మకంతో సరికొత్త కథాంశంతో నాని దసరా మూవీతో పెద్ద ప్రయోగమే చేస్తున్నాడని చెప్పాలి.గత రెండేళ్ళ కాలంలో నాని నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. వాటిలో శ్యామ్ సింగరాయ్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. మిగిలిన సినిమాలు అన్ని కూడా డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నాయి. ఓ వైపు హీరోగా చేస్తూనే మరో వైపు నిర్మాతగా హిట్ ఫ్రాంచైజ్ ని నాని నిర్మిస్తున్నాడు. నిర్మాతగా గత ఏడాది హిట్ 2తో సూపర్ హిట్ కొట్టాడు. ఈ ఫ్రాంచైజ్ లో పార్ట్ 3లో తానే నటించబోతున్నట్లు నాని ఆ సినిమా ద్వారానే క్లారిటీ ఇచ్చాడు. ఇదిలా ఉంటే దసరా సినిమా మర్చి 30న రిలీజ్ కి రెడీ అవుతుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ కూడా కంప్లీట్ అయిపోయింది. ఈ నేపథ్యంలో దసరా లుక్ నుంచి నాని కూడా బయటకొచ్చాడు. ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్ పై నాని దృష్టి పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ నెల ఆఖరు నుంచి ప్రమోషన్ యాక్టివిటీస్ స్టార్ట్ చేయడానికి ప్లాన్ చేసుకుంటున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఈ ప్రమోషన్ లో నానితో పాటు కీర్తి సురేష్ కూడా భాగామవ్వబోతుందని తెలుస్తుంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989